నేటి దినపత్రిక
# సూర్య
బుధవారం
6 మార్చి
2024
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల







## జిల్లా దాటివెళ్లి పెన్షన్ అందిచిన మహిళా వాలేంటీర్



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె మండలం గంగడి పాలెం పంచాయతీకి చెందిన కొలుసు వెంకటేశ్వర రావు గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ గుంటూరు లలిత హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు అయితే ప్రతి నెల పెన్షన్ తీసుకునే వ్యక్తి ఈ నెలలో అనారోగ్యంతో వైద్యశాలలో పొందుతున్న సంగతి తెలుసుకున్న వాలంటీర్ శ్రీలక్ష్మి మంగళవారం గుంటూరు లలిత హాస్పిటల్ కి వెళ్లి లబ్ధిదారునికి పెన్షన్ అందజేశారు మహిళా వాలంటీర్ గుంటూరు వెళ్లి పెన్షన్ అందించడం పట్ల గ్రామ సర్పంచ్ తిరుమల శెట్టి శివాజీ వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు వాలంటీర్ ను అభినందించారు.

## ఆంజనేయ స్వామి గుడిలో పూజలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్:బాపట్ల పట్టణం శ్రీ సువర్చల సమేత ఆంజనేయ స్వామి దేవస్థానం లో విశ్వ హిందూ పరిషత్ మహిళ ప్రముఖ్ బండ్రెడ్డి రజని ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా, మణి ద్వీపవర్ణన, రామసంకీర్తన నిర్వహించారు. ఈ కార్యక్రమలో బండ్రెడ్డి రజని రాముని మీద హనుమంతుని యొక్క భక్తి పారవస్యాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో విశ్వ హిందూ పరిషత్ సభ్యులు శివన్నారాయణ, సింగారావు, శేషగిరిరావు, ఆలూరి నాగరాజు, అంగలకుదురు నటరాజన్, మద్దుల వెంకటేశ్వరావు, నాలం నరేష్, రవిచంద్ర, గృహలక్ష్మి, లలిత, కళ,శివ, వెంకట రమణ, మాలతి పాల్గొన్నారు.

## జయహొ బీసీ సభకు తరలి వెళ్లిన బాపట్ల బీసీ సోదరులు



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: జయహొ బీసీ భారీ బహిరంగ సభకు తరలి వెళ్లిన బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ, జనసేన బిసి నాయకులు. తెలుగుదేశం పార్టీ జాతీ య అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఉమ్మడి బీసీ డిక్లరేషన్ ,బీసీ లకు రక్షణ చట్టం అమలు గురించి నాగార్జున యూని వర్సిటీ ఎదురుగా(కాజా టోల్ గేట్ ) వద్ద జరిగే జయ హెూ బీసీ భారీ బహిరంగ సభకు బాపట్ల నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అందరూ పెద్ద ఎత్తున ర్యాలీగా తరలి వెళ్లారు.బాపట్ల నియోజకవర్గ టీడీపీ, జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి వేగేశన టీడీపీ జెండా ఉపి ప్రారంభించారు. ఈ కార్యక్రమము లో తెలుగుదేశం పా ర్టీ, జనసేన పార్టీ బిసి నాయకులు, కార్యకర్తలు, పాల్గొ న్నారు.

## మహిళ దినోత్సవ వారోత్సవాలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం జడ్పి హైస్కూల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా బేటీ బచావో బేటీ పడావో ఐసీడీస్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా మహిళా సాధికారత, గుడ్ టచ్ బాడ్ టచ్ ,బాల్య వివాహాలు, వ్యక్తిగత పరిశుభ్రత ,బాలికలకు చట్టాలు, హెల్ప్ లైన్లు గురించి ప్రధానోపాధ్యాయులు వేణుమాధవ్, సైన్సు ఉపాధ్యాయులు ఎం.వీరజ్యోతి ,ఐసీడీస్ సూపర్వైజర్ నాగమల్లేశ్వరిలు బాలికలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్.భవాని దేవి ,ఏ ఎన్ ఎం పద్మావతి,మహిళా పోలీస్ సౌదర్య అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరీక్షలు రాసే విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా చూడండి

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



బాపట్ల, మేజర్‌న్యూస్: ఇంటర్మీడియట్ పరీక్షలలో అవాంతరాలు, చూచి రాతలు జరగకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. బాపట్ల పట్టణం బాపట్ల జూనియర్ కళాశాలలోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. 368 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా, 5 విద్యార్థులు గైర్హాజరయ్యారని ఆ కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ కృష్ణకు మారి కలెక్టర్ దృష్టికి తెచ్చారు. చూచి రాతలకు ఎలాంటి అవకాశమియ్యరా దని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాలలో పరీక్షలు రాసే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలన్నారు. ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున విద్యా ర్థులకు తాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. ఇంటర్మీడియట్ లో 8,307 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, 255 మంది గైర్హాజం య్యారని అలాగే ఒకేషనల్ ఐ పి ఈ లో 433 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, 22 మంది గైర్హాజరయ్యా రన్నారు. సాధారణ ఇంటర్మీడియట్, ఒకేషనల్ పరీక్షలు మొత్తం కలుపుకొని మంగళవారం 8,740 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, 277 మంది గైర్హాజరయ్యారని చెప్పారు. ఇంటర్మీడియట్ బోర్డ్ ఆర్ ఐ ఓ యర్రయ్య, బాపట్ల మండల తహసిల్దార్ శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# యువకుడి ప్రాణాలు రక్షించిన మెరైన్ పోలీస్



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సూర్యలంక సముద్రతీరంలో పోలీస్ అధికారులు సూర్యలంక అవుట్ పోస్ట్ పోలీస్ సిబ్బంది, మెరైన్ పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రజల రక్షణ కొరకు ప్రతి 50 మీటర్లకు ఒకరు చొప్పున తీరం వెంబడ గజ ఈతగాళ్ళను నియమించారు.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మార్చి 5న హెడ్ కానిస్టేబుల్ ఏమ్.పోతురాజు, మెరైన్ హెూంగార్డ్ శ్రీనివాసరావు, గజఈతగాళ్ళ కోటయ్య, నాగేశ్వరరావు లు సూర్యలంక సముద్రతీరంలో విధులు నిర్వహిస్తున్న సమయంలో గుంటూరు పట్టణానికి చెందిన 6 గురు యువకులు సముద్రంలో మునుగుతుండగా ఇంతలో ఒక్కసారిగా వచ్చిన బారి అలల తాకిడికి 20సంవత్సరాల వయస్సు గల మామిడి జాన్సన్ సన్నాఫ్ దానియేల్ అను యువకుడు సముద్రంలో లోతుకు కొట్టుకుపోతు ఆహాకారాలు చేస్తుండడంతో అది గమనించిన పోలీస్ సిబ్బంది, గజఈతగాళ్ళు వెంటనే స్పందించి వారి ప్రాణాలు సైతం లెక్కచేయకుండా సముద్రంలోకి వెళ్లి ఆపదలో ఉన్న మామిడి జాన్సన్ ప్రాణాలను రక్షించి, సముద్రపు ఒడ్డుకు తీసుకువచ్చి ప్రథమ చికిత్స అందించి అనంతరం అతడితోపాటు వచ్చిన వారి స్నేహితులకు అప్పగించారు. పోలీస్ సిబ్బంది స్పందించిన తీరు పట్ల యాత్రికులు హర్షం వ్యక్తంచేశారు.యాత్రికుల రక్షణ కొరకు సూర్యలంక సముద్రతీరంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి తీరం వెంబడి గజ ఈతగాళ్లను నియమించిన జిల్లా ఎస్పీకి, సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ శరవేగంగా స్పందించి యువకుడి ప్రాణాలు కాపాడిన పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేసారు.సముద్రంలోకి కొట్టుకుపోతున్న యువకుడి ప్రాణాలు రక్షించిన పోలీస్ సిబ్బందిని, గజఈతగాళ్ళను జిల్లా ఎస్పీ అభినందించారు.

## బీసీ సభకు భారీగా బయలుదేరిన వాహనాలు



రేపల్లె, మేజర్‌న్యూస్: తెలుగుదేశం జనసేన పార్టీ ఆధ్వర్యంలో గుంటూరు నాగార్జున యూనివర్సిటీ ఎదురు నిర్వహిస్తున్న జయహెూ బీసీ సభకు రేపల్లె నియోజకవర్గంలో నుంచి వేల సంఖ్యలో కార్యకర్తలు వాహనాలతో బయలువెళ్ళారు ఈ ర్యాలీని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు స్థానిక శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ పార్టీ జెండా ఊపి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు మొదట నుంచి అధిక ప్రాధాన్యత ఇస్తున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని ప్రస్తుతం ముఖ్యమంత్రి బీసీల మోసం చేసేందుకు బీసీలకు ఏదో ఉద్ధరిస్తున్నారని కల్లబొల్లి మాటలతో బీసీల మోసం చేస్తున్నారని ఆరోపిం చారు. జగన్ రెడ్డి మోసపు మాటలను బీసీ నాయకులు కార్యకర్తలు గమనించారని మరోసారి జగన్ రెడ్డికి అవకాశం ఇవ్వరని ఆయన తెలిపారు కులాల వారీగా కార్పొరేషన్ లో ఏర్పాటు చేసి ఏ ఒక్క కార్పొరేషన్ కూడా సరిగ్గా నిధులను కేటాయించకుండా మోసం చేశారని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్కూలు ఆయాలకు కనీస వేతనం ఇవ్వాలి



బాపట్ల, మేజర్‌న్యూస్:ఆంధ్ర ప్రదేశ్ వ్యాప్తంగా అన్ని జిల్లాల డీఈఓ లకు ప్రభుత్వ స్కూలు ఆయాల పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ ధర్నా అనంతరం డిఇఒ ఆఫీసు వద్ద బాపట్ల జిల్లా ఎఐటియుసి ప్రధానకార్యదర్శి ,యూనియన్ గౌరవ అద్యక్షులు బత్తుల శామ్యూల్ మాట్లాడుతూ ప్రధాన అంశాలు ,ఏదైతే ఆయాలు అందరూ 8 గంటల పైబడి పారిశుధ్య కార్మికులుగా పని చేస్తూ ఉన్నా ప్రభుత్వం వారిని ఆయాలుగా సంబోధిస్తూ వారు చేసే పనిని గుర్తించక అతి తక్కువ జీతం చెల్లిస్తున్నారని. ప్రభుత్వ స్కూల్లో పని చేసే స్వీపర్స్ అందరూ మరుగుదొడ్లను , పాఠశాల ఆవరణలో క్లాస్ రూమ్ లను పరిశుభ్రముగా చేస్తున్నారు. అందువలన వారికి జీవో నెంబర్ 108 ప్రకారం రు11500 /-వారి జీతం పెంచి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉన్నాము. వారికి ఉద్యోగ భద్రత కల్పించాలి .ప్రతి ఒక్కరికి గుర్తింపు కార్డులు ఇవ్వాలి .వారిని ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించి పియఫ్,ఈఎస్ఐ ఇన్సూరెన్స్ ను వర్తింపజేయాలి. కరోనా కాలంలో 18 నెలలు జీతాలు ఇవ్వకుండా పెండింగ్ లో ఉన్నటువంటి బకాయి లను వెంటనే ప్రభుత్వం వారికి ఇవ్వాలని కోరుతున్నాం . సుప్రీంకోర్టు తీర్పు ఏదైతే ఉందో సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని చెప్పే ప్రభుత్వం ఇప్పటివరకు కూడా వారికి 6000 రూపాయలు ఇచ్చి వారిని అనేక రకాలుగా ఇబ్బందులు పెడుతున్నది. వారికికనీస వేతనం ఏదైతే పారిశుద్ధ కార్మికులకి ఇచ్చే రు 21,000/- లు ఇవ్వాలని డిమాండ్ చేస్తా ఉన్నాం. ఈ సమస్యలపై బాపట్ల డీఈఓ కి మంగళవారం మెమొరాండం ఇచ్చుట జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ స్కూలు ఆయాల జిల్లా కన్వీనర్ జి సుజాత, చీరాల కన్వీనర్ జొన్నాదుల భారతి, యస్ కె షహీన,యస్ కె ఖరీం బేగం, కే జ్యోతి, ఏఐ టి యు సి చీరాల అధ్యక్షులు ఏ బాబురావు పాల్గొనడం జరిగింది.

# లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ ఇళ్ల పట్టాలు పంపిణీ





రేపల్లె, మేజర్‌న్యూస్: పేదల అభ్యున్నతి కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అనేక పరిపాలన సంస్కరణలను తీసుకువస్తున్నారని మున్సిపల్ వైస్ చైర్మన్లు గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్,తూనుగుంట్ల కాశీ విశ్వనాథ గుప్తా అన్నారు. పట్టణంలోని 18 వ వార్డు అరుంధతి నగర్ లో జగనన్న కాలనీ లో నివేశ స్థలం పొంది గృహాలు నిర్మించుకొని ఉంటున్న వారికి వారి స్థలం వారి పేరు మీదనే రూపాయి ఖర్చు లేకుండా రిజిస్ట్రేషన్ చేపించి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ లు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేపట్టని అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదల పాలిట దేవుడిలా జగనన్న మారారని ప్రతి లబ్ధిదారుడు జగనన్న ఫోటోలు వారి గృహాలలో ఏర్పాటు చేసుకుంటున్నారని తెలిపారు. గతంలో ఇళ్ల స్థలాల కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన సంఘటనలు కూడా లేకపోలేదని అయితే జగనన్న ఎన్నికల హామీలో భాగంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పార్టీలకతీతంగా నివేశిన స్థలాలను అందించడమే కాకుండా వారు గృహాలు నిర్మించుకోవడానికి కూడా ఆర్థిక సహకారం కావలసిన వనరులను కూడా సబ్సిడీపై అందించడం పేదల పట్ల జగనన్న కు ఉన్న ప్రేమను చాటిచెబుతుందన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రి మరోసారి రాష్ట్ర పగ్గాలను చేపడితే రానున్న రోజులలో పేదవాడు ఉండడని మన జీవితాలను మార్చుకోవడానికి జగన న్నకు అండగా ఉండాలని కోరారు. పట్టణంలోని 28 వార్డులలో అద్దె గృహాలలో నివాసం ఉంటున్న స్థలం లేని వారిని పార్టీలకతీతంగా లబ్ధిదారులను గుర్తించి వారందరికీ ఒకే చోట నివేశన స్థలాలను కేటాయించిన రాజ్య సభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు కు అందరూ జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపారు. రానున్న ఎన్నికలలో వైఎస్ఆర్ పార్టీ అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు కోరారు.




# వారెవ్వా.. అబద్ధాలకు అంతేలేదా?!

## 2003లో భూమి, నిధులు కేటాయిస్తే, 2004లో వచ్చిన వైఎస్సార్ ఇచ్చారని ప్రచారం
## కాంగ్రెస్ హయాంలో ఎమ్మెల్యేగా ఉన్న బాలినేని.. ప్రతిపక్షంలో ఉన్నానని దాటవేత
## ముస్లీం మైనార్టీలను తప్పుదోవ పట్టించేలా బాలినేని మాటలు - బాలినేని వ్యాఖ్యలపై విస్తుపోయిన ముస్లీంలు
## టిడిపి హయాంలో షాదీఖానా నిర్మాణం.. అంతా తామేనని వైకాపా అబద్ధపు ప్రచారం
## నిధులు కేటాయించిన దామచర్ల జనార్ధన్ - కానీ అన్ని తామే కేటాయించామని బాలినేని గొప్పలు
## 2019 మార్చి 6న దామచర్ల జనార్ధన్ ప్రారంభించిన షాదీఖానాను మరలా ప్రారంభించిన బాలినేని
## ఎన్నికల వేళ అధికార పార్టీ అబద్ధాలు పెరిగాయంటున్న ముస్లీం మైనార్టీలు

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

ఎన్నికల వేళ అధికార పార్టీ అబద్ధాలు పెరిగాయి. తిమ్మిని బమ్మిని చేస్తున్నారు.. పునాదిరాయి ఒకరు వేస్తే మేమే చేశామని చెప్పుకునే పరిస్థితికి వచ్చారు. నిధులు ఒకరు కేటాయిస్తే మేమే పూర్తి చేశామంటూ ప్రచారం చేసుకుంటున్నారు. వాస్తవాలను మరుగునపడేసి ఎన్నికల్లో లబ్ధిపొందేలా వైకాపా నాయకుల పరిస్థితి మారింది. ఇది చూస్తున్న ప్రజలు తెలుగుదేశం పార్టీ నాయకులు చేస్తే వారి ప్రచారం ఏమిటని అవాక్కవుతున్నారు. ఒంగోలు షాదీఖానా నిర్మాణ విషయంలో నిజాలను కప్పిపుచ్చి వైకాపా నాయకులు చేసుకుంటున్న ప్రచారం ముస్లీం మైనార్టీలు వైకాపాకు దూరమయ్యారనేందుకు నిదర్శనంగా కనిపిస్తుంది.

ఒంగోలులో ముస్లీం మైనార్టీలు తమకు షాదీఖానా ఏర్పాటుకు 2003లో నాటి నాయకులను కోరారు. ఈ క్రమంలో నాడు మంత్రిగా ఉన్న దామచర్ల ఆంజనేయులు 2003లో ఎకరా స్థలం కేటాయించి కోటి రూపాయలు మంజూరు చేయించి షాదీఖానా నిర్మాణానికి భూమి పూజ చేశారు. 2004 నుంచి 2014 వరకు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముస్లీంలకు అవసరమైన షాదీఖానా నిర్మాణం గురించి పట్టించుకోలేదు. 2014-2019 మధ్య కాలంలో ఒంగోలు ఎమ్మెల్యేగా ఉన్న దామచర్ల జనార్ధన్ హాయంలో రెండు కోట్ల నిధులు విడుదల చేయించి నిర్మాణ పనులు ప్రారంభించారు. తొలుత నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో మాట్లాడి షాదీఖానా నిర్మాణం కోసం కోటి మంజూరు చేయించారు. అనంతరం ఎమ్మెల్యే నిధుల నుంచి మరో కోటి కేటాయించి గ్రానైట్ ఫ్లోరింగ్ వేసి సర్వహంగులతో షాదీఖానా కింద వరకు దామచర్ల జనార్ధన్ పూర్తి చేశారు. రెండో ఫ్లోర్ నిర్మాణం చేపట్టాలని కార్పోరేషన్ అధికారులకు నాడు ఎమ్మెల్యేగా ఉన్న జనార్ధన్ సూచించారు. అందుకు తనిగిన నిధులు కూడా మంజూరయ్యాయి. అయితే ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో పనులు నిలిచాయి.

**ఇదేమి అబద్ధం.. అంతా మేమే చేశాం..**

ఒంగోలు షాదీఖానాను గతంలో ఎమ్మెల్యేగా ఉన్న దామచర్ల జనార్ధన్ ప్రారంభించి వినియోగంలోకి



తీసుకొచ్చినా ఎన్నికలు సమీపిస్తుండటంతో మరలా ప్రారంభోత్సవం చేపట్టి అంతా మేమే చేశామని అధికార వైకాపాకు చెందిన ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ప్రచారం చేసుకోవడంపై ముస్లీం మైనార్టీలు అవాక్కవుతున్నారు. 2019 మార్చి 6న దామచర్ల జనార్ధన్ ప్రారంభించిన షాదీఖానాను తిరిగి 2024 మార్చి 5న ఎమ్మెల్యే బాలినేని ప్రారంభించడం ఎన్నికల్లో ముస్లీంల ఓట్ల కోసం పాకులాడేందుకు మరలా ప్రారంభోత్సవం చేపట్టారని ప్రజలు చర్చించుకుంటున్నారు. నేడు జరిగిన కార్యక్రమంలో బాలినేని మాట్లాడుతూ వైఎస్సార్ సిఎంగా ఉన్నప్పుడు స్థలం కేటాయించారని నమ్మించే ప్రయత్నం చేశారు. 2003లోనే నాటి మంత్రి దామచర్ల ఆంజనేయులు భూమి, నిధులు కేటాయించి భూమిపూజ చేస్తే 2004లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్ ఎలా భూమిని ఇస్తారని ముస్లీం వర్గీయులు ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ పదేళ్ల కాలం పాటు అధికారంలో ఉన్న సమయంలో బాలినేని సైతం తొలి ఐదేళ్లు ఒంగోలు ఎమ్మెల్యేగా ఉన్నారు. కానీ ఆ సమయంలో షాదీఖానా ఎందుకు నిర్మించలేదో చెప్పకుండా వైఎస్సార్ చనిపోయిన తరువాత వైకాపాలో చేరానని చెప్పడంపై ఆయనకు ముస్లీంపై ఉన్న చిత్తశుద్ధి ఏ మేరకు ఉందో అర్ధమౌతుందని ముస్లీం నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఒక వైపు టిడిపి హయాంలో భూమి, నిధులు మంజూరయ్యాయని స్పష్టమౌతున్నా నిధులన్నీ వైకాపా హయాంలోనే మంజూరయ్యాయని చెప్పడంతోపాటు షాదీఖానాకు ఎంపి ల్యాడ్ నుంచి 50 లక్షలు ఇచ్చిన ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డిని కార్యక్రమానికి పిలవకపోవడంపై ముస్లీం మైనార్టీల్లో తీవ్ర చర్చ జరుగుతుంది. కేవలం ఎన్నికల సమయంలో ముస్లీంలకు తాము ఏదో చేశామనే తప్పుడు ప్రచారం చేసుకునేందుకే ఈ కార్యక్రమం పెట్టినట్లు ఉందని ముస్లీంలు భావిస్తున్నారు.

# నేడు వెలిగొండ ప్రాజెక్టుకు సిఎం జగన్ రాక







## పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ పరమేశ్వరరెడ్డి

ఒంగోలు, మేజర్‌న్యూస్:నేడు వెలిగొండ ప్రాజెక్టు వద్దకు వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు. మంగళవారం పర్యటన ఏర్పాట్లను కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జిల్లా పర్యటనకు కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి తెలియజేశారు. శ్రీ పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ రెండవ టన్నెల్ నిర్మాణం పూర్తయిన దానిని జాతికి అంకితం చేయనున్నారు. నేపథ్యంలో హెలిప్యాడ్, వి.ఐ.పి రూట్ బందోబస్త్, పైలాన్ ప్రదేశం, ఫోటో గ్యాలరీ, టన్నెల్ సొరంగం, సమావేశం ప్రదేశాన్ని, పార్కింగ్ ప్రదేశాలను జిల్లా ఎస్పీ, ముఖ్యమంత్రి భద్రతా సిబ్బందితో కలిసి పరిశీలించి భద్రతా ఏర్పాటులపై అధికారులకు పలు సూచనలు తెలియచేశారు. పోలీసులు అప్రమత్తంగా ఉండి, పకడ్బందీ భద్రతతో విధులు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా పార్కింగ్, ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్స్, ట్రాఫిక్ జామ్ కాకుండా చూడాలని తెలిపారు. ఎక్కడ అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సిబ్బంది అందరూ తమకు కేటాయించిన పాయింట్ల వద్ద అప్రమత్తంగా మెలగాలని, ఎవరైనా తమ విధులలో అలసత్వం వహిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అటవీ ప్రాంతం కాబట్టి ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియచేయాలని ప్రజలను కోరారు.

**సిఎం కాన్వాయ్ ట్రయిల్ రన్....**

ముఖ్యమంత్రి కాన్వాయ్ ట్రయిల్ రన్‌ను నిర్వహించారు. హెలిప్యాడ్ నుండి టన్నెల్ సొరంగం ప్రాంతం వరకు నిర్వహించిన సి.యం కాన్వాయ్ ట్రయిల్ రన్‌ను పర్యవేక్షించారు. ముఖ్యమంత్రి కాన్వాయ్ వచ్చేటప్పుడు బందోబస్తే సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని, కాన్వాయ్ వెళ్లే మార్గంలో ఎలాంటి ఆటంకాలు కలగకుండా పోలీసు బృందాలు, పోలీసు జాగీ లాలు, బాంబ్ స్క్వాడ్ బృందాలతో పోలీసులు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని, కాన్వాయ్ ప్రారంభం నుంచి ముఖ్యమంత్రి కార్యక్రమం పూర్తయ్యేంత వరకూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా బాధ్యతాయుతంగా బందోబస్తే విధులు నిర్వహిస్తూ సీఎం పర్యటనను విజయవంతంగా పూర్తి చేయాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. ఈ బందోబస్తే నిమిత్తం 3 ఎఎస్పీలు, 6 డిఎస్పీలు, 26 సిఐలు, ఆర్ఐలు, 62 ఎస్సైలు, 138 ఎఎస్సైలు, హెడ్‌కానిస్టేబుళ్ళు, 324 కానిస్టేబుళు ళ్ళు, 53 ఉమన్ కానిస్టేబుళ్ళు,హోమ్ గార్డ్స్, 228 మంది హోంగార్డులు, ఆర్ఎస్ఐ, ఏఆర్ఎస్ఐ, ఏఎన్ఎస్, ఏఆర్‌హెచ్‌సీ, ఏఆర్‌పిసీ మొత్తం 885 మంది, 16 స్పెషల్ పార్టీస్ కేటాయించామని ఎస్పీ తెలియజేశారు.

## తుమ్మకుంటలో 36 కుటుంబాలు టిడిపిలో చేరిక



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: కనిగిరి మండలం లోని తుమ్మ కుంట గ్రామానికి చెందిన బీసీలు 36 కుటుంబాలు వైసిపి పార్టీని వీడి తెలుగు దేశంపార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా 59 వ రోజు మన ఊరు మన ఉగ్ర కార్యక్రమం సందర్భంగా పార్టీలోకి ఆహ్వాని ంచారు. అనంతరం అంకాలమ్మ దేవస్థానంలో పూజలు నిర్వహించి ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాలు వివరించారు. ఈ సంద ర్భంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కనిగిరి నియోజకవర్గం ఇంచార్జ్ మాట్లా డుతూ రాష్ట్రంలో జరుగుతున్న దాడులు హత్యలను చూసి సహిం చలేక వైసీపీ పార్టీ నుంచి తెలుగు దేశం పార్టీలోకి వలసలు వస్తున్నా యని కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని అన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీని నమ్మి నా మీద నమ్మకంతో పార్టీలో చేరినందుకు తుమ్మగుంట గ్రామస్తులకు ఎంతో రుణపడి ఉన్నానని ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కుల మత రాజకీయ తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరికి నా వంతు కృషి చేస్తానని అలాగే గ్రామాల్లో గ్రూపు రాజకీయాలు లేకుండా అందరూ కలిసిమెలసిగా ఉండి అత్యధిక మెజార్టీతో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి గెలుపునకు కృషి చేయాలి : దామచర్ల

### ఐటిడీపి ఒంగోలు నియోజకవర్గ నూతన కమిటీ నియామకం









ఒంగోలు, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ అనుబంధ విభాగం ఐటిడీపి ఒంగోలు నియోజకవర్గ అధ్యక్షులుగా మన్నెపల్లి హరికృష్ణ, నగర అధ్యక్షులుగా సిఖాకొల్లి సత్యనారాయణలు నియమితులైయ్యారు. ఒంగోలు రూరల్ అధ్యక్షునిగా అధ్యక్షులుగా పోకూరి సోమసుందరం, కొత్తపట్నం మండల అధ్యక్షునిగా వాయల మల్లిఖార్జున్‌లను టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ నియమించారు. వచ్చే 50 రోజులు ఎంతో కీలకమైన సమయం అని టిడిపి గెలుపుకు శ్రమించాలని దామచర్ల పిలుపునిచ్చారు.

## సాంస్కృతిక ప్రదర్శనను ఆసక్తిగా తిలకించిన ఇంగ్లాండ్ ఉపాధ్యాయురాలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భారతదేశంలో ఉన్న భిన్నత్వంలో ఏకత్వం ఎంతో ప్రత్యేకత ఉందని ఇంగ్లాండ్ ఉపాధ్యాయురాలు "ఎమిలీ రాచెల్ "అన్నారు. భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మంగళవారం భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు భారతదేశంలో భిన్నత్వంలో ఏకత్వం తెలియజేసే ఒక వినూత్న కార్యక్రమాన్ని స్థానిక పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు పచ్చారు హరికృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులచే ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.జూమ్ ద్వారా ఈ కార్యక్రమాన్ని ఇంగ్లాండు దేశంలోని సౌత్ బ్యాంక్ యూనివర్సిటీలో ఉపాధ్యాయ, విద్యార్థులకు జాగ్రఫీ ని బోధించే ఎమిలీ రాచెల్ వీక్షించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంస్కృతి,సాంప్రదాయాలు పాశ్చాత్య దేశాలకు మార్గదర్శకంగా ఉంటాయని భారత దేశంలో ఉన్న భిన్నత్వంలో ఏకత్వం ఎంతో ప్రత్యేకత సంతరించు కుందని అన్నారు.గత కొద్ది కాలంగా ఆమె యూనివర్సిటీలోని విద్యార్థులకు, ఐలవరం పాఠశాలలో ని విద్యార్థులకు ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నాయి.ఈ సందర్భంగా ఆమె ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఆంగ్ల ఉపాధ్యాయుడు పి హరికృష్ణను అభినందించారు.

## మాజీ జడ్పీటీసీ ,మాజీ సర్పంచ్ లకు సన్మానం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా మాజీ జడ్పీటీసీ గుంపుల కన్నయ్య కర్లపాలెం పంచాయతీ మాజీ సర్పంచ్ లు కంకిపాటి సుగుణ ,బొద్దుకురి విజయ ,బన్నారవురి శ్రీనివాసరావు మరియు లారీ ఒనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఉప్పలపాటి వెంకటేశ్వరరాజు లకు సన్మానం చేసినట్లు ఫౌండేషన్ ప్రెసిడెంట్ ,గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష తెలిపారు.ఈ సందర్భంగా వారికి శాలవాలు ,పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో షేక్ ఖాదర్ వలి ,పఠాన్ కరిముల్లా, సయ్యద్ రఫీ ,షేక్ జిలాని ,షేక్ ఇబ్రహీం ,షేక్ రఫీ ,పఠాన్ జుభేర్ ఖాన్ ,పిట్ల వసంతరెడ్డి ,బెజ్జం వెంకటేశ్వర్లు ,కుమ్మరికుంట దాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలో ఉచిత విద్యకు దరఖాస్తులు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలుమండలంలోని ప్రైవేట్ పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో ఉచిత విద్యను అభ్యసించటానికి 1వ తరగతిలో ప్రవేశానికి ధరఖాస్తులు కోరుతున్నట్లు మండల విద్యాశాఖాధికారులు పి.లాజరు,ఎన్.దేవరాజ్ లు తెలిపారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విద్యాహక్కు చట్టం 2009 సెక్షన్ 121(సి) ప్రకారం,ప్రైవేట్ పాఠశాలలో 25శాతం సీట్లు దారిద్ర్యరేఖకు దిగువుగా ఉన్న పిల్లలకు ఉచితంగా చేర్చుకోవాల్సి వుంది.దీనిలో ఎస్సీలు 10శాతం,ఎస్టీలు 4శాతం, బీసి,మైనార్టీలు 6 శాతం,అనాధలు, విభిన్న ప్రతిభా వంతుల,హెచ్.ఐ.వి బాధితుల పిల్లలకు 5శాతం,స్టేట్ సిలబస్,సిబియస్ఈ,ఐబి సిలబస్ బోధించే ప్రైవేట్ పాఠశాలల్లో విద్యనభ్యసించటానికి ధరఖాస్తు చేసుకోవచ్చు నన్నారు. ఆధార్,కుల,ఆదాయ ధృవీకరణ,రేషన్ కార్డు,పాస్పోర్టు ఫోటోతో మార్చి 14వ తేదీలోపు సమీపంలోని సచివాలయలు,నెట్ సెంటర్లు, ఆన్లైన్ ద్వారా ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. విద్యార్థులు ఏప్రిల్ 2, 2017,మే 31,2018 మద్య జన్మించినవారై ఉండాలన్నారు.పూర్తి వివరాలకు మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో సంప్రదించాలన్నారు. టోల్ ఫ్రీ నెంబరు 14417లో సంప్రదించవచ్చున న్నారు.

# ప్రజల మనిషి మోపిదేవి అనడంలో ఎలాంటి సందేహం లేదు



రేపల్లె మేజర్ న్యూస్: రేపల్లె నియోజకవర్గం లో మోపిదేవి వెంకటరమణారావు అంటే తెలియని వారు ఎవరూ లేరు అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు ప్రతి ఒక్కరికి మంత్రి రమణ రావు గా చిరస్థాయిగా పేద ప్రజల హృదయాలలో నిలిచిపోయారు గత 40 సంవత్సరాల నుంచి సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో ప్రతి గ్రామంలో ప్రతి వ్యక్తిని గుర్తించి పేరు పెట్టి పిలవడంలో తనకు తానే సాటి అన్న విధంగా రాజ్యసభ సభ్యులు మోపిదేవి చెరగని ముద్ర వేసుకున్నారు ఇటీవల రాజకీయ పరిణామాలలో భాగంగా రేపల్లె నియోజకవర్గం ఇంచార్జి గా డాక్టర్ ఈవూరి గణేష్ ను నియమిం చినప్పటికీ ప్రజలకు నిత్యం అందు బాటులో ఉంటూ వారి అవసరాలను తీర్చడంలో నిమగ్నమయ్యారు ఉదయం లేచిన నాటి నుంచి రాత్రి పడుకునే వరకు అటు రాజకీయ సమావేశాలలో పాల్గొంటూ ఎంతటి దూర ప్రాంతమైన తనకోసం నియోజకవర్గంలో నుంచి ప్రజలు వస్తారని అర్ధరాత్రి అయినా సరే రేపల్లెకు చేరుకుంటున్నారు ప్రతి గ్రామంలోనూ వివిధ సమస్యలతో ప్రతిరోజు మోపిదేవిని కలిసి వారి కష్టసుఖాలను తెలియజేసి వాటిని పరిష్కరించడంలో ముందుంటున్నారని వివిధ గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు ఇటీవల చేతికి గాయమై కొంత ఇబ్బంది పడ్డప్పటికీ విశ్రాంతి తీసుకుంటే ప్రజల కష్టాలు తీర్చడంలో ఇబ్బందులు ఎదురవుతాయి అని గుర్తించి ఆ గాయమైన చేతితోనే కార్యక్రమాలలో పాల్గొని శభాష్ మంత్రి మోపిదేవి అనేలా ప్రజల వద్ద మంచి పేరు ప్రఖ్యాత లను సంపాదించుకుంటున్నారు. రేపల్లె నియోజకవర్గం లో వైఎస్ఆర్ పార్టీ జెండా ఎగరవేసేందుకు నిరంతరం శ్రమిస్తూ ప్రతి గ్రామంలోని ప్రతి నాయకుడిని చైతన్య పరుస్తూ పక్కా ప్రణాళికలను సిద్ధం చేయడంలో నిమగ్నమయ్యారు.

అంతేకాకుండా ఈ నెల 10వ తేదీన అద్దంకి లో ఏర్పాటు చేస్తున్న సిద్ధం సభను జయప్రదం చేసేందుకు అటు రాష్ట్ర నాయకత్వంతో కలిసి సభ ఏర్పాట్లు పరిశీలిస్తూనే ఇటు రేపల్లె నియోజకవర్గం లో ప్రజలను చైతన్య పరుస్తూ నిరంతరం ప్రజల మనిషిగా సామాన్య ప్రజలతో మమేకమై ప్రజల హృదయాలను తాకిన వ్యక్తి మోపిదేవి. రాష్ట్రం నలుమూలలే కాకుండా ఇతర రాష్ట్రాలలో కూడా మోపిదేవికి అభిమానులు అధిక సంఖ్యలో ఉండడంతో పార్టీ అధిష్టానం మోపిదేవిని స్టార్ క్యాంపెనర్ గా రాష్ట్ర మొత్తం ప్రచారం చేయించడానికి సిద్ధం చేశారు.

## ఈ-పంట నమోదు ముసాయిదా జాబితా విడుదల



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండలంలోని భట్టిప్రోలు రైతు భరోసా కేంద్రం-1నందు ఈ- పంట నమోదు ముసాయిదా జాబితా విడుదలకు సంబంధించి మంగళవారం గ్రామ సభ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ ధారా రవికిరణ్ మయిచన్నయ్య,మండల వ్యవసాయశాఖ అధికారి జి మీరయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మీరయ్య మాట్లాడుతూ రబీ సీజన్ కు గాను భట్టిప్రోలు మండలంలోని అన్ని గ్రామాలలో ఈ-పంట నమోదు ప్రక్రియ జరిగిందని,అందులో భాగంగా రైతులందరూ తాము సాగు చేసిన పంటల వివరాలను ఈ- పంటలో నమోదు చేయించుకున్నారన్నారు. ఆ జాబితాలను రైతు భరోసా కేంద్రాలలో సోషల్ ఆడిట్ కొరకుఅందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు.కావున రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రైతు భరోసా కేంద్రాల వద్దకు వెళ్లి తాము సాగు చేసిన పంటల వివరాలు చూసుకుని,తప్పులు ఉన్న యెడల వి ఏ ఏ ల వద్దకు వెళ్లి సవరణ చేయించుకోవాల్సిందిగా ఆయనతెలియజేశారు.గ్రామ సర్పంచ్ రవికిరణమయి మాట్లాడుతూ రైతులందరూ ఈ-పంట ముసాయిదా జాబితాలు చూసుకుని ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వి ఏ ఏ లు అబ్బూరి మైత్రేయి,రత్నరాజు తదితర రైతులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం ప్రారంభోత్సవం



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: అన్ని దానాలలో కల్లా రక్తదానం మిన్న అని ఎంపీపీ మోపిదేవి విజయనిర్మల హరినాథ్ బాబు అన్నారు. మండల కేంద్రమైన నిజాంపట్నంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిజాంపట్నం వారి ఆధ్వర్యంలో మంగళవారం శిబిరాన్ని హరినాథ్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీరు ఇచ్చే ఈ ఒక్క ప్యాకెట్ మూడు జీవితాలను నిలబెడుతుందన్నారు. రక్తదానం చేశామంటే ఇంకొకరికి జీవితాన్ని ఇచ్చేమన్నట్లే అవుతుందని ఆయన చెప్పారు. ఇలాంటి మంచి కార్యక్రమాలను నిర్వహిస్తున్న రెడ్ క్రాస్ సొసైటీ వారిని హరినాథ్ బాబు అభినందించారు. ఈ సందర్భంగా 24 మంది రక్తదానం చేయటం జరిగిందని రెడ్ క్రాస్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ డాక్టర్ వసంత వీర రాఘవయ్య, నిజాంపట్నం రెడ్ క్రాస్ చైర్మన్ గౌరీ శంకర్, జాయింట్ సెక్రెటరీ బసవరాజు, స్థానిక ఉపసర్పంచ్ మార్కండేయులు, ఎంపీటీసీ నాజర్ ఖాన్, నాయుడు వెంకటేశ్వరావు, అన్వర్, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

## పెదపులివర్రు గ్రామం నుండి వైసీపీలోకి చేరికలు



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో వరికూటి అశోక్ బాబు ఆధ్వర్యంలో టిడిపి-జనసేన పార్టీల నుండి వైసీపీ లోనికి భారీగా జోరందుకున్న వలసలు. ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు,కుల మత ప్రాంత పార్టీలకు అతీతంగా,సంక్షేమ అభివృద్ధి పథకాలపై ఆకర్షితులైన భట్టిప్రోలు మండలం పెదపులివర్రు గ్రామ పంచాయతీ పరిధిలోని 7 గ్రామాల నుంచి యం.పి.పి దావూరి వెంకట లలితకుమారి సమక్షంలో పార్టీలో చేరారు. వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కూచిపూడి కార్యాలయం కార్యాలయం నందు 24 కుటుంబాల వారు తెలుగుదేశం-జనసేన పార్టీల నుండి మంగళవారం నియోజకవర్గ వైయ స్సార్సీపి ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు ఆధ్వర్యంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు.చేరిన వారికి పార్టీ కండువాలను కప్పి అశోక్ బాబు వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సం దర్భం గా ఇన్చార్జి అశోక్ బాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో కుల, మత ప్రాంత పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో మనమంతా సమిష్టిగా కలిసి పనిచేసి వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేసి,మరలా వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిగా చేయాలని,పార్టీలో చేరినవారికి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు జోషికాంత్,పడమట శ్రీనివాసరావు, తదితర నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

# అగ్రికల్చర్ ఇంజనీరింగ్ కళాశాలలో రైతులకు అవగాహన సదస్సు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలో వ్యవసాయ యంత్రాలు మరియు ఆహార పరిశ్రమలలో రైతులకు మరియు గ్రామీణ యువతకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం అసోసియేట్ డీన్ డాక్టర్ డి డి స్మిత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వై రామకృష్ణ జనరల్ మేనేజర్ డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ సెంటర్, వై రామకృష్ణ జనరల్ మేనేజర్, పి జన్నమ్మ అసిస్టెంట్ డైరెక్టర్ బాపట్ల పి అనిల్ డిప్యూటీ మేనేజర్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బాపట్ల, చంద్రశేఖర్ మండల అగ్రికల్చరల్ ఆఫీసర్ విచ్చేశారు.ఇందులో భాగంగా అసోసియేట్ డీన్ డిడి స్మిత్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని నిధులు మంజూరు చేసిన ఆచార్య ఎన్జీరంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీ కి కృతజ్ఞతలు తెలిపారు.రైతు సోదరులు, గ్రామీణ యువత వారికి వర్తిస్తున్న లోన్ల గురించి సబ్సిడీ స్కీముల గురించి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. వివిధ శాఖలలో ఉన్న జాతీయ మరియు రాష్ట్ర స్కీములు వాటి యొక్క లాభాలు ద్వారా ఔత్సాహికంగా యువ రైతులు సొంతగా ఒక పరి శ్రమను నెలకొల్పి ఆర్థికంగా ఎదగవచ్చని తెలియ జేశారు. వై రామకృష్ణ మాట్లాడుతూ ఒక పరిశ్రమ నెలకొల్పటానికి ముందుగా ఒక అవగాహనను కలిగి ఉండాలని ఒక నిర్దిష్టమైన ప్రణాళిక వల్ల పరిశ్రమను నెలకొల్పవచ్చని తెలియజేశారు. అందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ద్వారా లభ్యమయ్యే ప్రధానమంత్రి ఎంప్లాయ్మెంట్ గ్రౌండ్స్ ప్రోగ్రాం గురించి వివరించారు.ఈ పథకాలలో ఎస్సీ, ఎస్టీలకు 45% రాయితీతో, ఇతరులకు 15% సబ్సిడీతో పరిశ్రమలకు అనుమతి ఇస్తారని తెలియజేశారు. పి జన్నమ్మ మాట్లాడుతూ ఉద్యానవన పంటలను విస్తీర్ణ పథకం కింద సబ్సిడీలు అందిస్తున్నారని అన్నారు. సబ్సిడీ కింద మినీ ట్రాక్టర్లు పవర్ టెల్లర్లు అందిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం కోల్డ్‌స్టోరేజ్ అంటే సీతలీకరణ గడ్డంగి కి కోటి 40 లక్షలు రుణాన్ని అందిస్తున్నామన్నారు. ఆర్కే వీవై కూరగాయలు పందిళ్లు నిర్మించి మంచి దిగుబడి సాధించవచ్చు అని తద్ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ వ్యాపారాన్ని ఆధునికత సాంకేతిక జోడించి వ్యాపారాన్ని మెరుగుపరుచుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె వి ఎస్ రామిరెడ్డి, డాక్టర్ బి రాజు కిరణ్, డాక్టర్ కే కృపావతి, డాక్టర్ కే విష్ణువర్ధన్, డాక్టర్ జి రవిబాబు కళాశాల సిబ్బంది మరియు బోధన ఏతర సిబ్బంది పాల్గొన్నారు.

## సర్పంచ్ ఖాదరబీబుజ్జి కృషితో విద్యుత్ ఆధునీకరణ



సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు పంచాయితీ మిట్టపాలెం గ్రామంలో విద్యుత్ సమస్యతో ఇబ్బందులు పడుతున్న గ్రామస్థులకు సర్పంచ్ షేక్ ఖాదరబీబుజ్జి ప్రత్యేక కృషితో విద్యుత్ అధికారులు ఆధునీకరణ పనులు చేపట్టారు. మహాశివరాత్రి సందర్భంగా గ్రామస్థులు అందరూ వస్తున్నందున అదేవిధంగా మహాశివరాత్రి సందర్భంగా శ్రీనారాయణస్వామి దేవస్థానంనకు వచ్చు అశేషభక్తులకు ఇబ్బందులు లేకుండా సర్పంచ్ బుజ్జి విద్యుత్ అధికారులతో మాట్లాడి అవసరమైన స్తంభాలు ఏర్పాటు ట్రాన్సుఫార్మర్లు విద్యుత్తులైన్ మరమ్మతులు మంగళవారం చేపట్టి ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలో ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషిచేస్తున్నట్లు అదేవిధంగా తాగునీటి సమస్య ఇతర సమస్యల పరిష్కరించినట్లు తెలిపారు.

## 'సిద్ధం' సభను విజయవంతం చేయండి - దద్దాల



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీన ఆదివారం మేదరమెట్లలో నిర్వహించే సిద్ధం సభను విజయవంతం చేయాలని కనిగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. వెలిగండ్ల మండల కార్యాల ఆవరణలో మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మండల నాయకులతో కలిసి వెలిగండ్లమండలంనుండి అత్యధిక ప్రజలు తరలిరావాలని ఆయన కోరారు. సిద్ధం సభను ప్రతి ఒక్క కార్యకర్త విజయవంతం చేసేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పిటిసింగా అధ్యక్షులు వెలిగండ్ల జెడ్పిటిసి గుంతక తిరుపతిరెడ్డి మాజీ జెడ్పిటిసి రమణ తిరుపతిరెడ్డి, వెలిగండ్ల మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, నాయకులు నాగూర్ యాదవ్, గంజి రవీంద్ర రెడ్డి, తాతపూడి సురేష్ బాబు, ఆంధ్రప్రదేశ్ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి, సర్పంచులు, ఎంపిటీసీలు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## అగ్ని బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ



వేమూరు,(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: వేమూరు మండలం చావలి శివారు కొత్తపాలెం గ్రామంలో గత శనివారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూరిల్లు దగ్ధమై సర్వస్వం కోల్పోయిన శిగిరిశెట్టి యానాది కుటుంబాన్ని రెడ్ క్రాస్ సంస్థ బాపట్ల జిల్లా వైస్ చైర్మన్ డాక్టర్ వసంతం వీరరాఘవయ్య ఆదేశాల మేర సంస్థ ప్రతినిధులు నిత్యవసర సరుకులు అందించి ఆదుకున్నారు. మంగళవారం సాయంత్రం అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించి పలురకాల సరుకులను వారికి అందించారు.ఈ కార్యక్రమంలో కారుమూరి లక్ష్మణ్,కురగంటి శ్రావణ్ కుమార్,గ్రామానికి చెందినగాజుల మోహన్,గాజుల భానుప్రకాష్,గాజుల వెంకట కృష్ణరావు,చింతల వెంకటేశ్వరరావుతదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: ఓటర్లు సులభంగా ఓటు వేసేలా పోలింగ్ కేంద్రాలను ఉంచాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. పట్టణంలోని బాపట్ల ఆర్ట్స్ కాలేజి ప్రాంగణంలోని ఐదు పోలింగ్ కేంద్రాలు, మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఎనిమిది పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ర్యాంప్ వంటి సౌకర్యాలపై అధికారులతో ఆయన మాట్లాడి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ చెప్పారు. పార్లమెంటు, ఏపీ శాసనసభ 2024 సాధారణ ఎన్నికలు త్వరలో జరగనున్నాయని తెలిపారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు యంత్రాంగం కసరత్తు చేస్తుందన్నారు. సమస్యాత్మక, తీవ్ర సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు ప్రక్రియ చేపట్టామన్నారు. ఒకే ప్రాంతంలో మూడు లేదా ఐదు కేంద్రాలకు మించి పోలింగ్ కేంద్రాలు ఉంటే పూర్వ పరిస్థితులను అధికారులు పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ప్రభా వితం చేసిన సంఘటనలు, గత ఓటింగ్ సరళి ఆధారంగా సదరు పోలింగ్ కేంద్రాన్ని మాత్రమే తీవ్ర సమస్యాత్మక పోలింగ్ కేంద్రంగా గుర్తించాలన్నారు. అలాంటి కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత కొరకు ప్రణాళికలు రూపొందించి నివేదిక పంపాలన్నారు. రిజర్వ్ ఈవీఎంలు, మాక్ పోలింగ్, ఈవీఎం యంత్రాలను భద్రపరచడానికి జిల్లా కేంద్రమైన బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాల భవనంలో స్ట్రాంగ్ రూమ్ లను సిద్ధం చేయాలన్నారు. ఆ పాఠశాల ఆవరణలోనే పదో తరగతి స్పాట్ వాల్యుయేషన్ సెంటర్ ఏర్పాటు పై అధికారులతో చర్చించారు. జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణ, పట్టణ మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, తహసిల్దార్ శ్రావణ్ కుమార్, పాల్గొన్నారు.

## వైభవంగా అశ్వవాహనంపై స్వామివార్ల గ్రామోత్సవం

### ఉభయదాతలు బైరెడ్డి తిరుపతిరెడ్డి దంపతులు ప్రత్యేకపూజలు



సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీమిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో సోమవారం రాత్రి ప్రత్యేకంగా అలంకరించిన అశ్వవాహనంపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీమహావిష్ణువు శ్రీనారాయణస్వామి వార్ల గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా దేవస్థానంలో పూజలు నిర్వహించి అనంతరం అలంకరించిన అశ్వవాహనంపై స్వామివార్లను ప్రతిష్టించి దేవస్థానం అర్చకులు యం.సత్యనారాయణశర్మ, యం.ప్రసాదశర్మ ఆధ్వర్యంలో దేవస్థానం వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన ఆదినారాయణ ఇఓ గిరిరాజు నరసింహబాబు ఉభయదాతలు మండలంలోని బోయమడుగుల ఎంపి టిసి, మండల ప్రముఖులు బైరెడ్డి తిరుపతిరెడ్డి వెంకటసుబ్బమ్మ దంపతులు కుటుంబసభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మిట్టపాలెం కోవిలంపాడు గ్రామా లలో మేళతాళాలు బాణసంచా పేలుళ్లమధ్య భక్తుల గోవిం దనామ స్మరణతో గ్రామోత్సవం నిర్వహించారు. అదేవిధంగా నాలుగవరోజు మంగళవారం ఉదయం స్వామివారికి ఉభయ వివిధపూజలు నిర్వహించి తదుపరి ప్రత్యేక మండపం నందు ఉభయదాతలు భువనగిరి వెంకటబా లసుబ్రహ్మణ్యం శ్రీమతి నళిని దంపతులు కుటుం బసభ్యులు వివిధ రకాల పూజలు హోమాలు నిర్వహించి అనంతరం లఘుపూర్ణాహుతి నిర్వహించి స్వామివారికి మహానైవేద్యం సమర్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కె.చినఆదినారాయణ, ఇఓ జి.నరసింహబాబు, ఉభయదా తలు బైరెడ్డి తిరుపతిరెడ్డి వెంకట సుబ్బమ్మ దంపతులు, భువనగిరి వెంకట బాలసుబ్రహ్మణ్యం, నళిని దంపతులు కుటుంబ సభ్యులు, పలువురు భక్తులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడా రంగానికి శంకుస్థాపన



నిజాంపట్నం, మేజర్ న్యూస్: విద్యార్థులకు చదువుతోపాటు క్రీడారంగంలో కూడా రాణించాలని ఎంపీపీ మోపిదేవి విజయనిర్మల హరినాథ్ బాబు అన్నారు. మండల కేంద్రమైన నిజాంపట్నం జడ్పిపి హెచ్ స్కూల్ ఆవరణలో మంగళవారం విద్యార్థుల ప్లేగ్రౌండ్ కు ఆయన స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శారీరక, మానసిక ఉల్లాసముకు ఇది ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ స్కూల్ చైర్మన్ శ్రీకాంత్, స్థానిక వైస్ ప్రెసిడెంట్ మార్కం డేయులు, ప్రధానోపాధ్యాయులు శ్రీమన్నారాయణ, ఎంపీటీసీ నాజర్ ఖాన్, నాయుడు వెంకటేశ్వరరావు, అన్వర్, సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.

## నూతన పోలింగ్ బూత్‌లను ఆర్డీఓ సందర్శన

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గణేశుని కండ్రిక నూతనంగా ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ 38 గల పోలింగ్ బూత్‌ను మంగళవారం కనిగిరి ఆర్డిఓ జాన్ ఇర్విన్ వెలిగండ్ల తహసిల్దార్ ఎం.డానియల్ సందర్శించారు. పోలింగ్ బూత్‌లో కిటికీలు దర్వాజా లేనందున కాంట్రాక్టర్‌ని త్వరలో బిగించాలని ఆయన తెలిపారు. కిటికీలను విద్యుత్ సప్లై చేయాలని ఆయన కఠినంగా హెచ్చరించారు. కాంట్రాక్టు వెంటనే బిగిస్తారని సమాధానం తెలిపారు. ఈ కార్యక్రమం లో రెవిన్యూ సిబ్బంది, ఎంఈఓ దాసు ప్రసాద్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్షేమ పాలన జగనన్నతోనే సాధ్యం: అన్నా రాంబాబు



మార్కాపురం, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టి ప్రతి గడప -గడపకు ప్రభుత్వ పథకాలు అందించిన ఘనత ముఖ్య మంత్రి జగనన్నదే అని మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. మార్కాపురం పట్టణంలోని పలు బ్లాక్‌లో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ మార్కాపురం నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని, ఆదరించి ఆశీర్వదిస్తే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సహకారంతో మార్కాపురం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. జగనన్న ఆశీస్సులతో మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో పులివెందుల తర్వాత అత్య ధిక మెజారిటీని గిద్దలూరు నియోజకవర్గ ప్రజలు ఇచ్చారని, అదే రీతిలో మార్కాపురం ప్రజలు ఆదరిం చాలని ఆశిస్తున్నానన్నారు. ప్రజా సేవే లక్ష్యంగా రాజకీయాల్లో కొనసాగుతున్నానని, మార్కాపురం పట్టణాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. జగనన్న పాలనలో ప్రతి కుటుంబానికి ఏదో ఒక రూపంలో లబ్ది చేకూరిందన్నారు. ముందుగా ఎమ్మెల్యే అన్నా నాయకులు ఏర్పాటు చేసిన వైస్సార్సీపీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి పంచి పెట్టారు. అనంతరం వికాలంగునికి ట్రై సైకిల్ అందచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు, వార్డు కౌన్సిలర్స్, కోఆప్షన్ సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, సోషల్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.

## విద్యా సంస్థల అనుసంధానంతో పురోగతి సాధ్యం: కళాశాలల విద్యా కమిషనర్



నగరం, మేజర్‌న్యూస్ : విద్యా బోధనలో విద్యార్థులు సాంకేతికతను అనుసరిస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉన్నత విద్యా సంస్థలతో అనుసంధానం మరింత పురోగతి సాధించవచ్చని కళాశాలల విద్యా కమిషనర్ డాక్టర్ పోలా భాస్కర్ అన్నారు. స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల వార్షికోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దేశ వ్యాప్తంగా విద్యాభివృద్ధికి కృషి చేసిన ప్రముఖులు చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు ఉన్నత విద్యను అందించేందుకు ఈ కళాశాల అందిస్తున్న సేవలు అభినందనీయమని, డిగ్రీ స్థాయిలో అమల్లోకి వచ్చిన సింగిల్ సిస్టం ద్వారా సబ్జక్టులో ఉత్తమంగా ఎదగడానికి, నైపుణ్య అభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. తన ఉద్యోగ శిక్షణ కాలంలో ఈ ప్రాంతంలోనే బాధ్యతలు నిర్వర్తించానని గుర్తుచేసికొన్నారు. కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ కళాశాల స్థాపన నాటినుంచి అభివృద్ధికి కృషి చేసిన పలువురు ప్రముఖుల సేవలను కీర్తించారు. విద్యార్థి సంఘ చైర్‌పర్సన్ మన్నెం సాయిజాహ్నవి మాట్లాడుతూ కళాశాలలో ఉన్న సదుపాయాలు, సౌకర్యాలు విద్యార్థులను ఉన్నతంగా రూపుదిద్దేందుకు దోహదం చేస్తున్నాయన్నారు. సమావేశానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ అధ్యక్షత వహించి, కళాశాల నివేదిక సమర్పించారు. అనంతరం విద్యార్థులకు దాతలు అందిస్తున్న బహుమతులతోపాటు, వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులందజేశారు. కార్యక్రమంలో పీజీ కోర్సు డైరెక్టర్ డాక్టర్ కేసన సురేంద్రబాబు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మాగంటి సుధాకరరావు, కళాశాల పాలకవర్గ సభ్యులు, విశ్రాంత ప్రిన్సిపల్స్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దామచర్ల సత్య జన్మదిన వేడుకలు

**- వల్లూరమ్మ తల్లికి సత్య ప్రత్యేక పూజలు**

**- పార్టీ కార్యకర్తలు నడుమ కేక్ కటింగ్**

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలో మంగళవారం జరిగిన తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య జన్మదిన వేడుకలు టిడిపి నాయకులు కార్యకర్తల మధ్య ఘనంగా జరిగినవి. తొలుత ఒంగోలు నుండి బయలుదేరిన దామచర్ల సత్య మండలంలోని వల్లూరు అమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి వల్లూరమ్మ తల్లి దీవెనలు పొందుకున్నారు. వల్లూరు అమ్మ తల్లి దేవాలయం ప్రధాన అర్చకులు వేదమంత్రాలతో దామచర్ల సత్యను ఆశీర్వదించారు. వల్లూరు నుండి ర్యాలీగా బయలుదేరి సత్య స్వంత గ్రామం అయిన తూర్పు నాయుడు పాలెం గ్రామం జాతీయ రహదారి వద్ద గల మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు, మాజీ మంత్రి దివంగత దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు దామచర్ల సత్య, కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దామచర్ల సత్య బర్త్డే కేక్ కటింగ్ చేసి నాయకులకు కార్యకర్తలు తినిపించారు. ఎమ్మెల్యే డాక్టర్ స్వామి తో పాటు పలువురు నాయకులు దామచర్ల సత్య కు కేకు తినిపించారు. తూర్పు నాయుడుపాలెం నుండి టంగుటూరు వరకు భారీ ర్యాలీతో టంగుటూరులో ప్రవేశించగా దామచర్ల సత్యకు వాయిద్యములుతో, పాటు బాణసంచా పేల్చి నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. టంగుటూరు లోని రావూరి రవిబాబు, రావూరి శ్రీను పొగాకు కంపెనీ వద్ద దామచర్ల సత్యకు రవిబాబు, శ్రీను శాలువాగప్పి బొకేతో సన్మానించారు. అనంతరం దామచర్ల సత్య బర్తడే కేక్ కటింగ్ చేసి కార్యకర్తలకు తినిపించారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి ట్రంకు రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహానికి దామచర్ల సత్య పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తల ఆనంద సంతోషాల మధ్య జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.





**దామచర్ల సత్య అందరివాడు...**

ఈ సందర్భంగా దామచర్ల సత్య మాట్లాడుతూ దామచర్ల సత్య అందరివాడుగా ఉంటాడని, మీలో ఒకడిగా ఉండి కొండేపి నియోజకవర్గ నువ్వు నీ పార్టీ కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ తమ కుటుంబం అండగా ఉంటుందని తెలిపారు. టంగుటూరు మండలంలో తన పుట్టినరోజు వేడుకలను ఇంత ఘనంగా జరిపినందుకు ప్రతి నాయకునికి కార్యకర్తకు అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రయాణము మరింత దూరము ప్రయాణించవలసిన అవసరం ఉందని తెలిపారు. పార్టీ నాయకులు కార్యకర్తల జీవితాలలో వెలుగు రావాలన్నా, రాష్ట్ర అభివృద్ధి చెందాలన్నా టిడిపిని గెలిపించుకుని చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అలాగే కొండేపి నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే మూడోసారి ఎమ్మెల్యే డాక్టర్ డోల బాల



వీరాంజనేయ స్వామిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త మీద ఉందని తెలిపారు. 45 రోజులలో మాత్రమే ఎన్నికలకు సమయం ఉన్నందున ప్రతి ఒక్క కార్యకర్త సంసిద్ధంగా ఉండాలని తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికలు పార్టీకి చాలా ముఖ్యం గనుక ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి పార్టీ విజయాన్ని కృషి చేయాలని తెలిపారు. నియోజకవర్గంలో సీనియర్ నాయకులకు ప్రాధాన్యత ఇచ్చే బాధ్యత తాను తీసుకుంటానని తెలిపారు. మండల పార్టీ అధ్యక్షులు కే విజయ్ కుమార్ లాంటి సీనియర్ నాయకులు లాంటి వారితో పని చేయటం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండేపి ఎమ్మెల్యే డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి, తెలుగు రైతు రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, కామని విజయ్ కుమార్, మాజీ ఎంపిపి చదలవాడ చంద్రశేఖర్, టంగుటూరు పట్టణ టిడిపి అధ్యక్షులు కె నాగ శ్రీను, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు డి బ్రహ్మానందం, కొండేపి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు కసుకుర్తి భాస్కర్, మండలంలోని పలువురు నాయకులు, కార్యకర్తలు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు టిడిపిలో చేరారు.

# నేను లోకల్... ఎన్నికలకు సంసిద్ధం : ఎమ్మెల్యే స్వామి






సింగరాయకొండ, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొండేపి నియోజకవర్గానికి ఇన్చార్జులుగా నాయకులు వస్తుంటారు పోతుంటారు కానీ నేను మాత్రం లోకల్ అని కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని కొండేపి నియోజకవర్గ శాసనసభ్యులు డోలా బాల వీరాంజనేయ స్వామి తెలుగుదేశం పార్టీ ఆత్మీయ సమావేశంలో తెలిపారు.మంగళవారం పట్టణంలోని స్థానిక దేవి సి ఫుడ్స్ ఎదురుగా ఉన్న ప్రాంగణంలో తెలుగుదేశం పార్టీ కొండేపి నియోజకవర్గస్థాయి ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులను దగా చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. గతంలో దళితులు విదేశాలలో విద్యను అభ్యసించేందుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విదేశీ విద్యా విధానం ద్వారా దళితులు విదేశాలలో విద్యనభ్యసించేందుకు తెలుగుదేశం ప్రభుత్వం ఉచిత సౌకర్యాన్ని కల్పిస్తే జగన్మోహన్ రెడ్డి అధికారంలోనికి వచ్చి బిఆర్ అంబేద్కర్ పేరును తొలగించి తన తండ్రి పేరు పెట్టుకున్నారని గుర్తు చేశారు. పెనుగొండ ప్రాజెక్టు ప్రాజెక్ట్ పూర్తయిందని చిత్రపటాల ద్వారా ప్రదర్శిస్తున్నారు తప్ప వెలుగొండ ప్రాజెక్టులో చుక్కనీరు లేవన్నారు. వెలుగొండ ప్రాజెక్టుకు చుట్టుపక్కల ఉన్న గ్రామాల్లో ఖాళీ చేయించలేదని వెలుగొండ ప్రాజెక్టుకు నీరు వస్తే చుట్టుపక్కల చాలా ప్రాంతం మునిగిపోతుందన్నారు.గడిచిన ఐదేళ్లలో చుట్టుపక్కల ఒక్కరికి పునరావాసం కూడా కల్పించింది లేదన్నారు. మంగళగిరిలో జరుగుతున్న జయహో బీసీ కార్యక్రమాల ద్వారా బీసీలకు ప్రత్యేక మేనిఫెస్టోను విడుదల చేయటం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం కొండేపి నియోజకవర్గానికి ఇన్చార్జిగా వచ్చిన మంత్రి కి అభివృద్ధి ఎన్నికలకు ముందు గుర్తొచ్చిందన్నారు. ఐదు సంవత్సరాలు అధికారంలో మంత్రిగా ఉన్న ఆయనకు ఒక్కసారన్నా కొండేపి నియోజకవర్గం అభివృద్ధి గుర్తు రాలేదా అని ప్రశ్నించారు. ప్రతి సమావేశంలో వలస పక్షిని సంబోధిస్తున్నారని ఆయన గత మూడు ఎన్నికల్లో మూడు చోట్ల నుంచి పోటీ చేశారని తాను మాత్రం నాలుగోసారి కొండేపి నియోజకవర్గానికి శాసన సభ్యునిగా పోటీ చేస్తున్నారని ఎవరు వలసపక్షో ప్రజలే తేలుస్తారు అన్నారు. నియోజకవర్గానికి ఇన్చార్జిగా వచ్చిన విని వెంటనే తనకు అనుకూలంగా ఉన్న అధికారులను వేయించుకున్నప్పుడే ఓటమిని అంగీకరించారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చేస్తున్న అవినీతిలో నువ్వు భాగస్వామి కాదా అని ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో కొండేపి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అత్యధిక మెజారిటీతో గెలుస్తుందని రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోనికి వచ్చి ప్రజలను రాక్షస పాల నుండి విముక్తి కలిగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, కనిగిరి మాజీ శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి, పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి, మాజీ శాసన మండలి చైర్మన్ షరీఫ్, సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్చార్జిబిఎన్ విజయ్ కుమార్, నియోజకవర్గ యువ నాయకులు దామచర్ల సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు వేలాది సంఖ్యలో పాల్గొన్నారు.

# జయహెూ బీసీ డిక్లరేషన్ సభకు తరలివెల్లిన బీసీలు

**- జండా ఊపి ర్యాలీ ప్రారంభించిన ఇంటూరి నాగేశ్వరరావు**

కందుకూరు,మేజర్‌న్యూస్: మంగళగిరి లో తెలుగుదేశం పార్టీ చేపట్టిన జయహెూ బీసీ బహిరంగ సభ, బీసీ డిక్లరేషన్ సభను జయప్రదం చేయడం



కోసం కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బీసీ సోదర సోదరీమణులు భారీ సంఖ్యలో బయలుదేరారు. వాహన ర్యాలీని ఇంటూరి నాగేశ్వరరావు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని ఎన్టీఆర్, మహాత్మ జ్యోతిరావు పూలే, అంబేద్కర్, జగజీవన్ రామ్ విగ్రహాలకు నేతలు పూలమాలవేసి నివాళులర్పించారు. రాష్ట్ర చరిత్రలో బీసీల అభ్యున్నతి కోసం, హక్కుల కోసం పాటు బడిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్న ఎన్టీఆర్, నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వాలలో అన్ని రకాలుగా బీసీలకు పెద్దపీట వేశారని నాగేశ్వరరావు తెలిపారు. వైకాపా ప్రభుత్వంలో బిసిలు అన్నీ రకాలుగా మోసపోయారని





వారి నిధులు, హక్కులు కూడా కొల్పొయారని అన్నారు. బీసీలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారం లోకి రావాలని టిడిపి ప్రభుత్వం రాగానే బిసిల కోసం అమలుచేయబోయే అంశాలపై, ఈ జయహెూ సభలో డిక్లరేషన్ ప్రకటిస్తారని నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షుడు నార్నే రోశయ్య, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధుబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, పట్టణ బీసీ జిల్లా అధ్యక్షుడు ముచ్చు వేణు, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు సవిడిబోయిన వెంకటకృష్ణ, వివిధ మండలాల బీసీ నాయకులు పాల్గొన్నారు.

# అద్దంకిలో ఘనంగా నారీ శక్తి వందన్ యాత్ర

అద్దంకి, మేజర్ న్యూస్: అద్దంకి పట్టణంలో మంగళవారం ఉదయం నారీ శక్తి వందన్ యాత్ర ఘనంగా నిర్వహించారు. జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు రావిపాటి కాశీ దేవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి నారీ శక్తి వందన్ కార్యక్రమ ఇన్చార్జ్ సాదినేని యామిని, జిల్లా ఇంచార్జ్ పులి వెంకట కృష్ణారెడ్డి, మరియు జిల్లా అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అద్దంకి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సాధినేని యామిని మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో మహిళలకు అనేక పథకాలు అమలవుతున్నాయని వాటిల్లో ప్రధానమైనవి ఉజ్వల గ్యాస్ పథకం, పీఎం విశ్వకర్మ పథకం, ఆవాస్ యోజన పథకాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం పంగులూరు మండలం జాగర్లమూడి వారి పాలానికి చెందిన కొందరు మోడీ పనితీరు మరియు నియోజకవర్గంలో పార్టీ ఎదుగుదల తీరును గుర్తించి రావిపాటి కాశీ దేవి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా నియోజకవర్గంలోని ఆయా మండలాల అధ్యక్షరాలు, జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, అద్దంకి పట్టణ అధ్యక్షుడు కాలేషా బాబు, శ్రీనివాసరావు, విష్ణువర్ధన్, వెంకటేశ్వర్లు, భావనారాయణ పాల్గొన్నారు.



# 'జయహెూ బీసీ' సదస్సుకు తరలి వెళ్లిన తెలుగు తమ్ముళ్లు



అద్దంకి, మేజర్‌లన్యూస్: తెలుగుదేశం పార్టీ చేపట్టిన జయహెూ బీసీ సదస్సుకు అద్దంకి నుంచి కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నుంచి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఆదేశాల మేరకు బయలుదేరిన తెలుగు తమ్ముళ్ల వాహనాలను కామేపల్లి బ్రహ్మనాయుడు జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమానికి తరలి వెళ్ళిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు కటారి నాగేశ్వరరావు బిసి సెల్ అధ్యక్షులు యర్రాకుల రామాంజనేయులు, బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధి బచ్చల వాసు, రాష్ట్ర ముస్లిం మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు కొటికలపూడి మౌలాలి, 14 వ వార్డు కౌన్సిలర్ జహీరా జిలానిమాబు మేస్త్రీ, రసూల్, శ్రీను,వీరు, షేక్ మోహిద్దీన్ ఎస్ కే వలి, సుబ్బారావు, రావులపల్లి వెంకట్రావు, మిద్దెబోయిన పాపారావు ఉన్నారు.

# ముస్లీంల అభివృద్ధికి పెద్దపీట



## షాదీ ఖానా భవన ప్రారంభోత్సవంలో బాలినేని, భాస్కర్‌రెడ్డి

ఒంగోలు, మేజర్‌న్యూస్: ముస్లీం అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేసిందని మాజీ మంత్రి, ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. మా ప్రభుత్వ హయాంలో షాదీ ఖానా అభివృద్ధికి సుమారు నాలుగు కోట్ల 50 లక్షల రూపాయల బాలినేని శ్రీనివాస్ రెడ్డి తెలియచేశారు. షాదీ ఖానా భవనాన్ని మాజీ మంత్రి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. బాలినేని రాక సందర్భంగా మైనారిటీ సోదరులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ టిడిపి నాయకులకు నిజాలు మాట్లాడే అలవాటు లేదన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి షాదీ ఖానాకు ఒక ఎకరా స్థలాన్ని కేటాయించారని, అప్పుడు షాదీ ఖానా నిర్మాణానికి కోటి రూపాయలు నిధులు వెచ్చించడం జరిగిందని వివరించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత మూడున్నర కోట్ల రూపాయలు షాది ఖానా భవన అభివృద్ధికి వెచ్చించామన్నారు. వచ్చే ఎన్నికల్లో నన్ను, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ముస్లిం సోదరులకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డికి మాత్రమే దక్కుతుందన్నారు. మేయర్ గంగాడ సుజాత, హుడా చైర్మన్ సింగరాజు మీనాకుమారి, నగర కమిషనర్ జస్వంత్ కమిషనర్ జస్వంత్, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్, హుజ్ కమిటీ రాష్ట్ర సభ్యుడు భాష, స్థానిక కార్పొరేటర్ బేతంచెట్టి శైలజ, డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవరావు, వైఎస్సార్సీపీ మైనారిటీ జిల్లా అధ్య క్షుడు జలీల్ ఖాన్, నగర అధ్యక్షుడు మున్నా. మాజీ సెన్సార్‌బోర్డు సభ్యుడు షాజహాన్, షహుల్, నగర అధ్యక్షుడు కటారిశంకర్ గంటా రామానాయుడు, నజీర్, కార్పొరేటర్ ఇంతి జార్, ముస్లిం మత పెద్దలు, నాయకులు కార్పొరేటర్లు కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

# నైపుణ్య శిక్షణ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి:కలెక్టర్




ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యఅభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని నైపుణ్య శిక్షణ కేంద్రాలు ప్రారం భోత్సవం వైయస్ జగన్మోహన్ రెడ్డి, ముఖ్య మంత్రి చేతుల మీదగా నైపుణ్య శిక్షణ కేంద్రాలను వర్చువల్‌గా మంగళవారం ప్రారం భోత్సవం విశాఖపట్నంలోని వైజాగ్ కన్వెన్షన్ సెంటర్లో ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రకాశం జిల్లా ఐటిఐ బాలుర, బాలికల కళాశాలల ప్రాంగణంలో నిర్మించిన నైపుణ్య అభివృద్ధి శిక్షణా కేంద్రాన్ని ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా ఇలాంటి నైపుణ్య శిక్షణ కేంద్రాలను ఉపయోగించుకొని ఇండస్ట్రీలకు అనుగుణంగా నైపుణ్యాభి వృద్ధిని పెంపొందించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నైపుణ్య అభివృద్ధి సంస్థ జిల్లా సిబ్బంది, ఏడిఎస్‌డిఈ, ఎం.శ్రీను, హెచ్.ఆర్, ఎం.ఐ.ఎస్ ఇ. శ్రీనివాసచారి, ప్లేస్మెంట్ ఆఫీసర్ షేక్ ఈజ్ భాష, నాన్ టెక్నికల్ ఆఫీసర్ సాయి ప్రణీత, కో ఆర్డినేటర్లు అనూష, విద్యాసాగర్, రెహమాన్, రమేష్, నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ ప్రభుత్వ బాలుర కళాశాల, ఒంగోలు, ఉమామహేశ్వరదేవి, ప్రిన్సిపల్, ప్రభుత్వ బాలికల ఐటిఐ కళాశాల, ఒంగోలు, పి.భాస్కర్ బాబు ఏపీ ఈడబ్ల్యూ ఐడిసి, ఈ.ఈ, కాంట్రాక్టర్, కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

# 3వ డివిజన్‌లో 20 కుటుంబాలు టిడీపి తీర్థం

## పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన దామచర్ల



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని 3వ డివిజన్‌లో వైసీపి సానుభూతి పరులు టిడీపి తీర్థం పుచ్చుకు న్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో వైసీపి శ్రేణులు షైక్ సుల్తాన్, షైక్ హాజీ, షైక్ గుల్జార్, షైక్ సబిరాలు దామచర్ల సమక్షంలో చేరారు. వారితో పాటు సుమారుగా 20 కుటుంబాలకు జనార్దన్ కండవాలు కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొఠారి నాగేశ్వరావు, డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్, బూత్ ఇంచార్జి కోమటినేని పద్మావతి, షైక్ అమృల్లా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల సాకారం

## 8, 2, 1 డివిజన్లలో పట్టాల పంపిణీలో బాలినేని



ఒంగోలు, మేజర్‌న్యూస్: పేదల సొంతింటి కల జగన్మోహన్‌రెడ్డి పాలనలోనే సాధ్యపడిందని మాజీ మంత్రి, ఒంగోలు శాసన సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థలాలతో పాటు ఇళ్లు కూడా అద్భుతంగా నిర్మించి ఇస్తామని బాలినేని హామీ ఇచ్చారు. మంగళవారం 8వ డివిజన్ తూర్పు క్రిస్టియన్ పాలెం, 2వ డివిజన్‌లోని ముక్తినూతలపాడు, 1వ డివిజన్‌లోని త్రోవగుంట లో జరిగిన పట్టాల పంపిణీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ 7 లేక 8 నెలల్లో టౌన్షిప్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. అన్ని మౌలిక వసతులతో కూడిన టౌన్ షిప్ ను ఏర్పాటు చేస్తామన్నారు. మీకు ఇచ్చే ఇళ్ళ విలువ సుమారు పది లక్షలు ఉంటుందని పేర్కొన్నారు. పట్టాలను ఇస్తుంటే టిడిపి నాయకులు ఓర్చుకోలేకపోతున్నారని తెలిపారు.

# టిఫిన్ సెంటర్ ప్రారంభోత్సవంలో దామచర్ల



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరంలోని అంజయ్య రోడ్డులో ఏర్పాటు చేసిన దోస టిఫిన్ సెంటర్‌ను మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ ప్రారంభించారు. దామచర్లతో పాటు పమిడి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యాపారం దినదిన అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, నిర్వహకులు పాల్గొన్నారు.

# దామచర్ల సత్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మాగుంట రాఘవరెడ్డి

ఒంగోలు, మేజర్‌న్యూస్: తెలుగు దేశం పార్టీ యువ నాయకులు దామచర్ల సత్యకు మాగుంట రాఘవరెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఒంగోలులోని ఆయన నివాసంలో కలిసి పుష్ప గుచ్చం అందజేసి శాలువా కప్పారు. ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.





# దామచర్లతోనే ఒంగోలు అభివృద్ధి : నాగ సత్యలతమ్మ





ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని 43వ డివిజన్ పరిధిలోని రాజీవ్‌నగర్‌లో 'నారీ కోసం-నాగ సత్యల తమ్మ' కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక మహిళలతో దామచర్ల నాగసలత్య మాట్లాడారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టిడిపి హాయంలో జరిగిన అభివృద్ధి, వైసీపి హయాంలో జరిగిన అభివృద్ధి గురించి అడిగి తెలుసుకున్నారు. వైసీపి పాలనలో ఒంగోలు అభివృద్ధిలో కుంటుపడిందన్నారు. మళ్లీ టిడిపి అధికారంలోకి రావాలి, ఒంగోలులో దామచర్ల గెలిస్తేనే మళ్లీ ఒంగోలు సుందరంగా తయారు అవుతోందని అన్నారు. ప్రతీ ఒక్కరూ టిడిపి గెలుపుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక 34వ డివిజన్‌లోని ప్రజలు, తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయ విధానంపై అవగాహన



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గ్రామైఖ్య సంఘాల ప్రతినిధులు గ్రామాలలో రైతులకు ప్రకృతి వ్యవసాయ విధానంపై అవగాహన కల్పించి సేంద్రీయ ఎరువుల వాడకం వలన కలిగే ఉపయోగాలు వివరించాలని పలువురు అధికారులు అన్నారు. మంగళవారం స్థానిక వెలుగు కార్యాలయం నందు మహిళా సమైఖ్య ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రకృతి వ్యవసాయ విధానములో సేద్యం ఆవశ్యకతను ఉపయోగాలు వివరించి సేంద్రీయ ఎరువుల వాడకం వలన ప్రజలకు మంచి పోషకాహారం కలిగి ఆరోగ్యవంతులుగా ఉండగలుగుతారని అదేవిధంగా ప్రతిగ్రామం నుండి ఎకరాభూమిలో కూరగాయలు సాగుచేసి జీవనోపాధి పొందాలని ప్రతిఒక్కరు ప్రకృతి సేంద్రీయ వ్యవసాయ విధానం అలవర్చుకునే విధంగా గ్రామైఖ్య సంఘాల ప్రతినిధులు కృషిచేయాలని పుట్టగొడుగులు, వర్మీ కంపోస్టు తయారీ విధానంపై ఆరు రోజులపాటు శిక్షణ ఇవ్వనున్నట్లు గ్రామాలలో పొదుపు మహిళలు రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారి ఖాసిం, ఏపియం విద్యాసాగర్, మండల ఉద్యాన అధికారి కుసుమ, సిసిలు నారాయణమ్మ, మస్తాన్ రెడ్డి, కాశయ్య, వ్యవసాయ సిబ్బంది రామశారద, మహిళా సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థులు డిజిటల్ చెల్లింపులపై అవగాహన కలిగి ఉండాలి



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: విద్యార్థులు తప్పనిసరిగా డిజిటల్ చెల్లింపులపై అవగాహన కలిగి ఉండాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారి నాగరాజు పేర్కొన్నారు. మండలంలోని మైనంపాడు డైట్ కళాశాల నందు మంగళవారం డిజిటల్ చెల్లింపుల వారోత్సవాలలో భాగంగా డిజిటల్ చెల్లింపుల పై అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై నాగరాజు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి డిజిటల్ వ్యవస్థలపై అవగాహన కలిగి ఉండాలని అలాగే ఏటీఎం ఎన్ఈఎఫ్‌టి ఆర్‌టిజిఎస్ ఐఎంసిఎస్ మైక్రో ఏటీఎం పాయింట్ అఫ్ సేల్ ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ పట్ల, ఆర్థిక అక్షరాస్యతపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం నరసింహారావు, కోఆర్డినేటర్ కె.అశోక్, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ వై.రవితేజ, సిఎస్ఎల్ కౌన్సిలర్లు అమృత రాజు చిన్న రాజయ్య, సిఎఫ్ఎల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి వేడుకలు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఈనెల 8వ తేదీ మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని మన్నేటికోట గ్రామంలో వేంచేసియున్న శ్రీ అమర లింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు ఉదయం 5గంటల నుండి శ్రీస్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకములు, రాత్రి 10 గంటలకు శ్రీస్వామి వారికి లింగోద్భవ అభిషేకములు జరుగును.9 తేదీ ఉదయం 10 గంటల నుండి శ్రీ స్వామి వారి కళ్యాణము జరుగుతుందని ఆలయ కార్య నిర్వహణ అధికారి కె.వి.పి.ప్రసాద్ మంగళవారం తెలిపారు.అలాగే ఉలవపాడు గ్రామంలో వేంచేసియున్న శ్రీ నీలకంఠేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈనెల 5వ నుంచి 11వ తేదీ వరకు స్వామివారి బ్రహ్మోత్సవములు అతి వైభవంగా జరుగును 5 తేదీ రాత్రి 9 గంటలకు అంకురార్పణ 6 తేదీ ఉదయం ద్వాజరోహణ 8వ తేదీ విశేష పూజలు రాత్రి లింగోద్భవ అభిషేకము10 తేదీ ఉదయం శ్రీ స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఉభయ దాతలైన కైకాల చెట్ల భక్త బృందం వారిచే నిర్వహించబడునని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించవలసింది గా ఆయన కోరారు.

# సిద్ధం సభకు తరలి రావాలి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలలో రాష్ట్రంలో లబ్ధి పొందని వారి లేరని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన నిజాంపట్నం తన స్వగృహంలో ఏర్పాటు చేసిన నాయకులు కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన అద్దంకి నియోజకవర్గం మేద రమెట్ల లో జరిగే సిద్ధం సభకు నియో జకవర్గము నుండి వేలాదిగా తరలిరా వాలని ఆయన కోరారు. నాయకులు, కార్యకర్తలు, వాలంటరీలు, కష్టపడి పని చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన చెప్పారు. ఏంది పార్టీలు ఒత్తులు కుతంత్రాలు నిర్వహిం చిన రాష్ట్రంలో మనలా రాబోయేది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమేనని ఆయన తెలియజేశారు ప్రలోభాలకు తలగకుం డా నీతిగా నిజాయితీగా పనిచేసే రాష్ట్రం లో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని నియోజకవర్గంలో ఈ ఊరు గణేష్ గారిని గెలిపించుకోవాలని ఆయన కోరారు. గత గత చంద్రబాబు ప్రభుత్వంలో బాబు వస్తేనే జాబు వస్తుందని ప్రగల్ బాలు పలికి మరలా ఇప్పుడు చంద్రబాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఏది ఏమైనా పనికి మరల రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని ఆయన చెప్పారు. మరో ముఖ్య అతిథి నియోజకవర్గ ఇంచార్జ్ ఈ ఊరు గణేష్ మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన 23 పథకాలను రాష్ట్రంలో పార్టీలకు అతీ తంగా కులాలకు వ్యక్తంగా పారదర్శకంగా అందరికీ అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కిం దన్నారు. మనమంతా కలిసికట్టుగా పనిచేసే మరల జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలని ఆయన తెలియజేశారు. అనంతరం బావాజీ పాలెం పంచాయితీ అదవల గ్రామంలో టిడిపి నుంచి వైసీపీలోకి చేరారు వీరందరికీ ఎంపీ మోపిదేవి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు ప్రసాదం వాసుదేవ, యార్లగడ్డ మదన్, మరక శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ బసవ పున్నారావు, మోపిదేవి హరినాథ్ బాబు, మండలం లోని ఆయా గ్రామ పంచాయతీ సర్పం చులు వార్డు నెంబర్లు నాయకులు వాలంటీర్లు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా దామచర్ల సత్య జన్మదిన వేడుకలు



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వ కార్యదర్శి కొండేపి నియోజకవర్గ యువ నాయకులు దామచర్ల సత్యనారాయణ జన్మదిన వేడుకలు పట్టణంలో కన్నుల పండుగ నిర్వహించారు. ముందుగా స్థానిక జాతీయ రహదారి కందుకూరు ఫ్లైఓవర్ వద్ద నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సత్యకు ఘన స్వాగతం పలికిర్యాలీ నిర్వహించారు. బాలయోగి నగర్ కూడలి వద్ద తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి నాయకులు ఏర్పాటుచేసిన కేకులు కట్ చేశారు. అనంతరం కందుకూరు రోడ్‌లోని జనసేన పార్టీ కార్యాలయం నందు సత్య జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం కందుకూరు రోడ్డు సెంటర్లోని స్వర్గీయ నందమూరి తారక రామారావు దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు కొండేపి శాసనసభ్యులు డోల బాల వీరాంజనేయ స్వామి, దామచర్ల సత్యనారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు అడుగడుగునా గజమాలతో దామచర్ల సత్య కు స్వాగతం పలికి అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం పట్టణంలో భారీ ర్యాలీగా స్థానిక దేవి సి ఫుడ్స్ ఎదురుగా ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశ కార్యక్రమానికి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేల్పుల సింగయ్య, మండల ప్రధాన కార్యదర్శి చీమకుర్తి కృష్ణ చైతన్య, కొండేపి నియోజకవర్గ బీసీ సెల్ నాయకులు మించల బ్రహ్మయ్య, నాయకులు సన్నీ బోయిన మాలకొండయ్య, పూడి రోసిరెడ్డి, బక్క రమణారెడ్డి, వేల్పుల వెంకటరావు, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు కోరపురెడ్డి సుబ్బారావు, మండల తెలుగు యువత అధ్యక్షులు షేక్ సనావుల్లా, గుదే వెంకటేశ్వర్లు, గవదగట్లపాలెం నాయకులు శివకుమార్, మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు చేసిన యారవ శ్రీను



పామూరు, మేజర్‌న్యూస్: ప్రముఖ పారిశ్రామికవేత్త టిడిపి యువ నాయకులు యారవ శ్రీనివాసులు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. మంగళవారం పట్టణంలోని సి.ఎస్.పురం రోడ్డులోని ప్రభుత్వ పాఠశాల సమీపంలో చలివేంద్రాన్ని కార్యకర్తలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు యారవ శ్రీనివాసులు ఏర్పాటు చేసిన చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని విరివిగా చలివేంద్రాలు ఏర్పాటు చేసేందుకు దాతలు ముందుకు రావాలన్నారు. ప్రజలకు చల్లని నీటిని అందించేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం మంచి నిర్ణయం అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు యారవ శ్రీనివాసులు, బొల్లా నరసింహారావు, సయ్యద్ అమీర్ బాబు, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు, యిర్రి కోటిరెడ్డి, షేక్. గౌస్ బాషా, డోలా శేషాద్రి, మన్నం రమణయ్య, డివి. మనోహర్, మోరుబోయిన హుస్సేన్ రావు యాదవ్, దర్శి రాము, గుత్తి మహేష్, కావేరి రసూల్, చిన్న హజరత్, షేక్ ఖాజా రంతుల్లా, ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు పటిష్ఠమైన భద్రతా ఏర్పాటు డీఎస్పీ మురళీకృష్ణ



రేపల్లె, మేజర్‌న్యూస్: గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సీఐలు, ఎస్సైలు ముందస్తు చర్యలు చేపట్టాలని డీఎస్పీ టి మురళీకృష్ణ ఆదేశించారు. పట్టణంలోని ప్రత్తిపాటి సీతారామ యోగిని కళ్యాణ మండపంలో రేపల్లె సబ్ డివిజన్ పరిధిలోని సీఐలు, ఎస్సైలతో ఎన్నికల సన్నద్ధతపై మంగళవారం నిర్వ హించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్ట ణాలు, గ్రామాల్లో నిఘాను పటిష్ఠం చేయాలన్నారు. వాహనాల తనిఖీలు పెంచి మద్యం, నగదు అక్రమ రవాణాను అడ్డుకోవాలన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది నిష్పక్షపాతంగా పని చేయాలని చెప్పారు. సీసీ కెమెరాలను వినియోగంలోకి తీసుకురావాలన్నారు. సారా, మద్యం అక్రమ నిల్వలు, అమ్మకాలు చేసే వారిపై కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవ హరించాలని పేర్కొన్నారు. రౌడీషీటర్లు, అసాంఘిక శక్తుల కదలికలపై నిఘా పెంచాలని పేర్కొన్నారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కోడ్ ఆఫ్ కండక్ట్ రూల్స్ పాటించలని, ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి నిస్పక్షపాతంగా బాధ్యతా యుతంగా విధులు నిర్వహించాలన్నారు. ప్రజలు స్వేచ్ఛగా వారి ఓటు హక్కును వినియోగించుకునేలా శాంతిభద్రతలను పరిరక్షించాలన్నారు. బ్యాలెట్ పేపర్లు, ఇవిఎం ,వివిపిఏటి ఇతర పోలింగ్ మెటీరియల్‌లకు పటిష్ట భద్రత ఏర్పాటుచేసుకోవాలన్నారు. పోలింగ్ స్టేషన్ ల వద్ద తగిన సౌకర్యాలు కల్పిస్తూ భద్రత పరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గత ఎన్నికలలో నేరాలకు పాల్పడిన వారిపై, చెడునడత కలిగిన వ్యక్తులపై నిఘా ఉంచాలన్నారు. నగదు, మద్యం, అక్రమ రవాణాను అరికట్టుటకు విస్తృతంగా వాహన తనిఖీ చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.

## విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించాలి



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: రాబోవు పదో తరగతి పబ్లిక్ పరీక్షలలో విద్యార్థులు వందశాతం ఫలితాలు సాధించి పాఠశాలను జిల్లాలో మొదటి స్థానంలో నిలపాలని జెడ్పీటీసీ దుంపా రమణమ్మ హితవు పలికారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రధానోపాధ్యాయులు పి.రామారావు అధ్యక్షతన విద్యార్థుల వీడ్కోలు సభ జరిగింది. మండల విద్యాశాఖాధికారి వెంకారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పాఠశాల నిరంతర కృషిలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల పాత్ర ప్రశంసనీయం అని పేర్కొన్నారు. పాఠశాల ఆవరణలో సరస్వతీ దేవి విగ్రహానికి పూలమాలలు వేసి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం రామారావు మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ పౌరులుగా మారాలని, తల్లిదండ్రుల ఋణమును తీర్చుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా కృష్ణసాయి గ్రానైట్ అధినేత శిద్దా హనుమంతరావు ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ స్థానాలకు రు.20వేలు,15 వేలు నగదు బహుమతిని ప్రకటించారు. హనుమంతరావు ఈ సందర్భంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన పాఠశాల వార్షికోత్సవం వేడుకల్లో 500మంది విద్యార్థులు డాన్స్, నాటికలతో కేరింతలు కొట్టారు. ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినిలు, ఉపాధ్యాయేతర సిబ్బంది ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల కమిటీ చైర్మన్, స్థానిక నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 7న సర్వసభ్య సమావేశం

ఉలవపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈనెల 7వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు ఎం.పీ.పీ వాయల మస్తానమ్మ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీఓ ఎన్.విజయ తెలిపారు. ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు హాజరు కావాల్సిందిగా ఆమె కోరారు.

# పూర్తి కాని వెలుగొండ ప్రాజెక్ట్‌ను పూర్తైందని పైలాన్‌ను ఆవిష్కరించటమేంటి ముఖ్యమంత్రి

## - పాత్రికేయుల సమావేశంలో కందుల నారాయణరెడ్డి




మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణం లోని జవహర్ నగర్‌లో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ పూర్తికాని వెలుగొండ ప్రాజెక్టునకు పూర్తయినట్టు చూపించి పైలాన్‌ను ఆవిష్కరించటం పట్ల ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. నాడు తెలుగుదేశం ప్రభుత్వ హయంలో వెలిగొండ ప్రాజెక్టు దాదాపు 90 శాతం పనులు పూర్తయ్యాయని గత 4 సంవత్సరాల 11 నెలల వైసిపి ప్రభుత్వం మిగిలిన 10 శాతం పనులు కూడా పూర్తి చేయలేక ప్రజలకు సమాధానం చెప్పలేక ఎన్నికలు వస్తున్నాయి అని గ్రహించి ప్రాజెక్టు పూర్తి అయినట్టు కల్లబొల్లి కబుర్లు చెప్తున్నారు అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి కొన్ని ప్రశ్నలు స్పందించారు. రెండవ టన్నెల్ 5 మీటర్ల వ్యాసార్థమే త్రవ్వి పూర్తయినట్టు కలరింగ్ ఇవ్వడం నిజమా? కాదా, నిర్వాసితులకు ఆర్ఆర్ ప్యాకేజీ డబ్బులు ఇప్పటికి ఇవ్వకుండా ప్రాజెక్టు పూర్తయిందని చెప్పడం వాస్తవమా? కాదా ? కీలకమైన ఫీడర్ కెనాల్‌కు లైనింగ్ పనులు పూర్తి చేశారా? లేదా, సొరంగంలో ఉన్న మట్టిని పూర్తిగా తొలగించారా? లేదా పైవన్నీ పూర్తి చేయకుండా వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి చేసామని చెప్పి ప్రాజెక్టును ప్రారంభించినట్టు పైలాన్ ఆవిష్కరించడం ప్రజలను పూర్తిగా వంచించడమేనని అన్నారు. ఈ వైసీపీ పాలలో రాష్ట్రంలో విధ్వంసం మిగిలింది తప్ప ఎక్కడైనా మచ్చుకు కూడా అభివృద్ధి కనిపించడం లేదు అని అన్నారు. వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయబోయేది వచ్చే తెలుగుదేశం ప్రభుత్వమేనని ప్రజలు వైసిపి నాయకుల మోసపు మాటలు నమ్మకుండా వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలన్నారు. ఈ పాత్రికేయుల సమావేశం లో పట్టణ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ వ్యక్తుల మాటలు నమ్మొద్దు

కొండపి, మేజర్‌న్యూస్: పైపై మెరుగులు చూసి ప్రైవేట్ వ్యక్తుల మాటలు నమ్మి డబ్బులు కట్టి మోసపోవదన్ని విద్యార్థులకు ఎస్‌బీఐ సిబ్బంది సూచించారు. మంగళవారం మండలంలోని కె.ఉప్పలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నిడమానూరు ఎస్‌బీఐ ఆధ్వర్యంలో రాజమండ్రి కళాకారులు సమాజంలో ప్రైవేట్ సంస్థల ముసుగులో జరుగుతున్న ఆర్థిక మోసల గురించి అవగాహనా కల్పించారు. సంపాదించిన డబ్బులు అధిక వడ్డీలకు ఆశపడి, ప్రైవేట్ సంస్థలలో దాచుకోవద్దని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థ లైన బ్యాంకులలో దాచుకోవడం ద్వారా, మీ సొమ్ముకు భద్రత లభిస్తుందని వివరించారు. అంతేకాక మీరు దాచుకునే డబ్బు, బంగారం లాంటి విలువైన వస్తువులకు భద్రత లభిస్తుందని తెలియజేశారు. ఈ విషయాలను విని మర్చి పోకుండా వాళ్ళ తలిదండ్రులకు వివరించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుసన్నకుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, బ్యాంకు సిబ్బంది, పిఎమ్‌సీ ఛైర్మన్ రాఘవేంద్ర శర్మ తదితరులు పాల్గొన్నారు.





# ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చెందింది

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి పాలనలో నియోజకవర్గం ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చెందిందని వాకర్స్ అసోసియేషన్ ప్రతి నిధులు అన్నారు. గుడ్ మార్నింగ్ చీరాల అనే కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక ఎన్ఆర్ అండ్ పిఎం హైస్కూల్ గ్రౌండ్‌లో నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కరణం వెంకటేష్‌బాబు వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు నియోజకవర్గ అభివృద్ధికి కరణం బలరాం మరియు వెంకటేష్‌బాబులు చేసిన కొనియాడారు. ప్రధానంగా హైస్కూల్ గ్రౌండ్, పార్కులు, సీసీ రోడ్లు తదితర అభివృద్ధి కార్యక్రమాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లు, కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జి, ఆర్యవైశ్య సంఘాల వారు తదితరులున్నారు.

# తెలుగుదేశంతోనే బీసీలకు పూర్వ వైభవం

## - తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి





పర్చూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీతోనే బీసీలకు పూర్వవైభవం వస్తుందని, రాజకీయంగా ఆర్థికంగా సముచిత స్థానం కల్పించడం లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ బీసీ డిక్లరేషన్ చేపడుతున్నట్లు తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. మంగళవారం మంగళగిరిలోని నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా నిర్వహించిన జయహో బిసి సదస్సుకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు రాజకీయ పదవులు కల్పించి అన్ని అవకాశాలు కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీ దేనన్నారు. బీసీల పుట్టినిల్లు తెలుగుదేశం అని పేర్కొన్నారు. బీసీ సమస్యల పరిష్కారానికి డిక్లరేషన్ చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.బీసీల అభ్యున్నతే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని సైతం అమలు చేసేందుకు తెలుగుదేశం పార్టీ నిర్ణయించిందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీలకు సంక్షేమ ఫలాలు అందించేందుకు చర్యలు చేపడుతుందన్నారు. వైసీపీ పాలనలో బీసీలకు వేధింపులు దాడులు తప్ప ఒరిగిందేమీ లేదన్నారు. అమలు కాని హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా వైసిపి ప్రజలను మోసం చేసిందన్నారు. బీసీలను మోసం చేసిన జగన్మోహన్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

**పెద్ద ఎత్తున తరలి వెళ్ళిన బీసీ సోదరులు...**

తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపుమేరకు నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి బీసీ సోదరులు పెద్ద ఎత్తున జయహో బీసీ సదస్సు కు తరలి వెళ్లారు. పర్చూరు, యద్దనపూడి ,మార్టూరు, కారంచేరు, చిన్నగంజాం, ఇంకొల్లు మండలాల నుంచి వందలాది వాహనాలలో నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. స్థానిక నాయకులు మండల అధ్యక్షులు జండా ఊపి ఆయా గ్రామాలలో ర్యాలీలను ప్రారంభించారు.

# కె.వి.పాలెం తారు రోడ్ వెంటనే వేయాలి

## - సీపీఎం డిమాండ్

చీమకుర్తి, మేజరన్యూస్: మండలంలోని కేవీపాలెం తారు రోడ్ వెంటనే వేయాలని సీపీఎం చీమకుర్తి మండల కమిటీ డిమాండ్ చేస్తున్నది. మంగళవారం సీపీఎం మండల ప్రతినిధి బృందం చీమకుర్తి కేవిపాలెం రోడ్‌ని, వంతెనని పరిశీలన చేసి సమస్య తీవ్రతని తెలిపారు. చీమకుర్తి - కేవీపాలెం వంతెన నుండి కేవీపాలెం ఇనగలేరు అలుగు వరకు పూర్తిగాను, గోనుగుంట చెరువు నుండి పిడతలపూడి వరకు అక్కడక్కడా డామేజ్ ఐన



తారు రోడ్డుని తవ్వి కంకర మిక్చర్ పోసి చదును చేశారు.నెలల తరబడి తారు రోడ్ వేయలేదు. కంకరరోడ్డులో వస్తున్న దుమ్ము వలన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వ్యాధులు బారిన పడుతున్నారు. వాహనాలు వెళ్తున్నప్పుడు లేస్తున్న దుమ్ము వలన మిర్చి, పొగాకు, కరివేపాకు, పశువులమేత తదితర పంటలు కాలుష్యమయమై రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రభుత్వనిర్లక్ష్యం కారణంగా నెలల తరబడి రోడ్ వేయలేదు. రోడ్ కి ఇరువైపులా దుమ్ము వలన పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని, ప్రజాప్రతినిధులు, అధికారులు జరుగుతున్న నష్టాన్ని దృష్టిలో పెట్టుకుని వెంటనే రోడ్ వేయాలని, ప్రమాదంలో వున్న వంతెన ప్రక్కన ప్రత్యామ్నాయ వంతెనను నిర్మించాలని సీపీఎం డిమాండ్ చేస్తున్నది. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి పూసపాటి వెంకటరావు,కేవీపాలెం సీపీఎం ఎంపీటీసీ వేమా అశ్విని, పార్టీ మండల కమిటీ సభ్యులు క్రిష్టిపాటి చిన్నపరెడ్డి, బెజవాడ శ్రీను, కొల్లూరి వెంకటేశ్వర్లు, తొట్టెంపూడి రామారావు, బొడ్డు ఓబులేసు, నల్లూరి కృష్ణయ్య, చిట్టేల కొండయ్య, కొల్లూరి అక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ జ్ఞానానికి గ్రంథాలయాలు దోహదం

చీరాల, మేజర్ న్యూస్: గ్రంధాలయాలు ప్రపంచ జ్ఞానానికి ఎంతో దోహదపడతాయని గ్లోబల్ ఎన్నారై అధినేత కొర్రపాటి సుధాకర్ అన్నారు. స్థానిక పేరాల ఆంధ్రరత్న పురపాలక ఉన్నత పాఠశాలలో మంగళవారం గ్లోబల్ ఎన్నారై ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పాఠశాల గ్రంధాలయానికి విలువైన పుస్తకాలను అందజేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు బి సాల్మన్ రాజు మాట్లాడుతూ వేసవి సెలవు లలో క్రమం తప్పకుండా విద్యార్థులు గ్రంధాలయాలకు వెళ్లి పుస్తక పఠనం చేయాలని సూచించారు. గ్లోబల్ ఎన్నారై



ఆర్గనైజేషన్ ద్వారా విదేశాల్లో స్థిరడిన భారతీయుల సహకారంతో అనేక పాఠశాలకు పుస్తకాల పంపిణీ, మొక్కలను నాటడం, పేద పిల్లలకు సైకిల్ బ్యాంక్ ఏర్పాటు చేయడం వంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కోట నాగేశ్వరరావు, బాపట్ల జిల్లా సైన్సు కో-ఆర్డి నేటర్ పవని భానుచంద్రమూర్తి మాస్టారు, స్టాఫ్ సెక్రటరీ వై గాంధీ, కె రాజేంద్రప్రసాద్, మంత్రి కృష్ణ, మోహన్, టి చంద్రశేఖర్, ఎన్ రమణారావు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యమత్యంతో ముందుకు సాగుదాం

చీరాల, మేజర్ న్యూస్: చేనేత వర్గీయులమందరం ఐక్యమత్యంతో ముందుకు సాగుతూ రాజ్యాధికారంలో మనకు రావల్సిన వాటాను దక్కించుకుందామని జాతీయ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు అండగుండ నారాయణ



పిలుపునిచ్చారు. మండలంలోని ఈపూరుపాలెం గ్రామంలో మంగళవారం తన నివాస గృహంలో జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా అండగుండ నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 10 నుంచి 12 నియోజకవర్గాలలో చేనేత వర్గాల వారికే ఎంఎల్ఏ, ఎంపీ సీట్లు కేటాయించాలని గుర్తు చేశారు. కానీ నేడు రాజకీయ పార్టీలు చేనేతలకు ఇవాల్సిన సీట్లను వేరే సామాజిక వర్గాల వారితో నింపివేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ధామాషా ప్రకారం చేనేత వర్గాల వారికి రావల్సిన వాటా ప్రకారం సీట్లు కేటాయించాలని, అలా ప్రకటించిన రాజకీయ పార్టీలకు చేనేత వర్గాల ప్రజలు మద్దతు ఉండదని అన్నారు. చేనేత వర్గాల వారికి రావల్సిన వాటాను కేటాయించిన రాజకీయ పార్టీలకు తమ మద్దతు ఉంటుందని నారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మునగాల గిరిధర్, గోలి శివయ్య, మునగపాటి నాగమల్లేశ్వరరావు, పంచు శ్రీనివాసరావు, మాగం మురళి, శివశంకర్ తదితర చేనేత ఐక్య వేదిక ప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీతోనే మన భవిష్యత్తు-అభివృద్ధి : ఇంటూరి సౌజన్య

- వైసిపిపాలనలో పేద, మధ్యతరగతి కుటుంబాలు అవస్థలు పడుతున్నాయి
- ఇంటూరి నాగేశ్వరరావును గెలిపించాలి



కందుకూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని, ప్రజల భవిష్యత్తుకు భరోసా ఉంటుందని కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి ఇంటూరి సౌజన్య అన్నారు. శంఖారావం కార్యక్రమంలో భాగంగా కందుకూరు పట్టణంలోని 25 వ వార్డు కల్లూరి ప్రశాంతినగర్, కోటయ్య నగర్ ప్రాంతాలలో మంగళవారం సాయంత్రం ఆమె ఇంటింటికి తిరుగుతూ భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలు పంచారు. వైసిపి పరిపాలనలో అన్ని



రకాల చార్జీలు, ధరలు, పన్నులు పెరిగిపోయి, పేద, మధ్యతరగతి ప్రజలు పడుతున్న అవస్థలను గమనించాలని సౌజన్య కోరారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ప్రతి ఇంట్లో ఖర్చులు ఏ విధంగా పెరిగాయో గమనించాలని స్థానికులకు సూచించారు. ఇప్పటికే జగన్ మాయ మాటలు నమ్మి ఒకసారి మోసపోయామని, మరోసారి వైసీపీకి ఓటు వేసి పొరపాటు చేయవద్దని అన్నారు. నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రం కోసం, ప్రజల బాగు కోసం ఎంతో శ్రమిస్తున్నారని సౌజన్య తెలిపారు. ప్రజల బాధలు తొలగించడానికి ఎంతో ముందు చూపుతో సూపర్ సిక్స్ పథకాలను ఆయన ప్రకటించారని అన్నారు. ఆ పథకాలు అమలు అయితే ప్రజల జీవితాల్లో పెద్ద మార్పు వస్తుందని, ప్రతి మహిళ ఆలోచించి తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇవ్వాలని సౌజన్య కోరారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం,జనంసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా కందుకూరు నుంచి ఇంటూరి నాగేశ్వరరావు పోటీ చేస్తారని, నిరంతరం ప్రజల గురించి ఆలోచించే నాగేశ్వరరావుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు గుర్రం మాల్యాద్రి, పట్టణ మహిళా కమిటీ అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ, స్థానిక నాయకులు గుర్రం మల్లికార్జున, నవులూరి మాలకొండయ్య, మీసాల గాయత్రి, మాధురి, కొర్లపాటి అనిత, నత్త పార్వతి, వెంకటేష్, నవీన్, పాండు, సవలం కేశవరావు, రామారావు, కుంచాల శ్రీను, గోళ్ళ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## సైకిల్ గుర్తుకు ఓటెయ్యండి - అమరావతిని కాపాడండి

- ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలో సమర శంఖారావం సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్న మండల ప్రధాన కార్యదర్శి మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య టీడీపీ నాయకులు తాతిరెడ్డి వీరనారాయణరెడ్డి మాట్లాడుతూ సిద్ధం సభలతో రాష్ట్రంలో మరొక అవకాశం అని కల్లబొల్లి మాటలు చెప్పి రాష్ట్రాన్ని దోచుకోవటానికి సిద్ధమంటున్నారని మనమందరం యుద్ధానికి సిద్ధమై



ఉండాలని వైసీపీ పార్టీని తుంగలోకి తొక్కలని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధిస్తుందని ప్రతి పల్లెల్లో తెలుగుదేశం జెండా ఎగరవేయడం ఖాయమని అన్నారు. అలానే తెలుగుదేశం జనసేన పార్టీల కలయిక వైసీపీ పార్టీకి వణుకు పుట్టిస్తున్నాయని ప్రతి కార్యకర్త బాధ్యతతో పనిచేసి మన ఉగ్ర నరసింహారెడ్డిని ఎమ్మెల్యేగా రాష్ట్రంలో జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అత్యధిక మెజార్టీతో గెలిపించి మన అమరావతి మన రాజధానిని కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో దళితులు దగా

- వైసీపీ పాలనలో దళితులకు రక్షణ కరువైంది - కొండేపి నియోజకవర్గం ఆత్మీయ సమావేశంలో వర్ల రామయ్య

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దళితులపై అక్రమ దాడులు అరెస్టులు చేసి దళితులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య తెలిపారు. మంగళవారం పట్టణంలోని స్థానిక దేవి సి ఫుడ్స్ ఎదురుగా కొండేపి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల పక్షపాతి అని మాయమాటలు చెప్పే వైసిపి ప్రభుత్వం దళిత యువకుడు ఓం ప్రకాష్ అనే వ్యక్తి మద్యం సేవించి తిట్టాడని నెపంతో వైసీపీ నాయకులు అతనిని మాయం చేశారని నేటికి గుర్తించలేదన్నారు. జిల్లాలోని చీరాలకు చెందిన దళిత యువకుడు మాస్క్ పెట్టుకోలేదని అక్రమంగా కొట్టి హింసించారని గుర్తు చేశారు. శ్రీలక్ష్మీ అనే దళిత యువతి నలుగురు యువకులు కర్కోటకంగా చిత్రహింసలు గురి చేస్తే నేటికీ వారికి శిక్ష పడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులను తీవ్ర మనోవేదన గురి చేసే వైసిపి ప్రభుత్వానికి ఓటు వేయద్దని అభ్యర్థించారు. ప్రస్తుతం కొండేపి నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న ఆదిమలపు









సురేష్ ను వారి ముఖ్యమంత్రి ఒక్కరోజైనా పక్కన కూర్చోబెట్టుకున్నారా అని ప్రశ్నించారు. దళిత సామాజిక వర్గానికి చెందిన తాను మాత్రం తమ అధినేత నారా చంద్రబాబు నాయుడుతో నిత్యం పక్కనే కూర్చుని వారి ఆలోచనలో భాగస్వామ్యని తెలిపారు. రాష్ట్రంలో ప్రజలు సుభిక్షంగా ఉండాలన్న దళితుల అభివృద్ధి జరగాలన్న తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలనిఆయన కోరారు. త్వరలో జరిగే ఎన్నికల్లో కొండేపి నియోజకవర్గం నుండి డోల బాల వీరాంజనేయ స్వామిని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే ఉన్నతమైన పదవితో నియోజకవర్గానికి తిరిగి వస్తారని ఆయన తెలిపారు.

**ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలి - మాజీ ఎమ్మెల్యే ఉగ్ర**

త్వరలో జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని కనిగిరి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి సూచించారు. మంగళవారం నిర్వహించిన కొండేపి నియోజకవర్గ ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ప్రస్తుతం జిల్లాకు పార్లమెంటు సభ్యునిగా పోటీ చేయబోయే వైసీపీ అభ్యర్థి ఓటర్ లిస్టును మాయ చేయడంలో దిట్ట అని ప్రతి కార్యకర్త ఓటర్ లిస్ట్‌ను క్షుణ్ణంగా పరిశీలించి ఓట్లు వేయించాలని సూచించారు. ప్రస్తుత పార్లమెంట్ అభ్యర్థి వారి సొంత జిల్లాలో ఎర్రచందనం అక్రమ రవాణాలో ఆరితేరి కోట్లు అర్జించారని ఆయన తెలిపారు. జిల్లాకు పార్లమెంట్ అభ్యర్థిగా వచ్చిన వెంటనే జిల్లాలోని గనులపై కన్నువేశారని, అధికారం కోల్పోయేలోపే అక్రమంగా లీజులు సంపాదించాలి ప్రయత్నాల్లో ఉన్నారని ఆయన



తెలిపారు. వీరు తిరిగి అధికారంలోకి వస్తే రాష్ట్రం సర్వ నాశనం అవుతుందని రాష్ట్ర ప్రజలు గుర్తించి తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి రాష్ట్రాన్ని రాక్షసుల నుండి కాపాడాలని ఆయన కోరారు.

**రాష్ట్రంలో కురుక్షేత్ర సంగ్రామం - రాంభూపాల్ రెడ్డి**

ఇదే సమావేశంలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూరాష్ట్రంలో కురుక్షేత్ర సంగ్రామం జరుగుతుందని ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని ఆయన కోరారు. కొండేపి నియోజకవర్గంలోని ప్రతి తెలుగుదేశం పార్టీ జనసేన కార్యకర్త పనిచేయాలన్నారు. గత ప్రభుత్వ పాలనలో తీవ్ర ఇబ్బందులకు గురయ్యామని వైసీపీ ప్రభుత్వం ప్రతి ఒక్కరి పై అక్రమ కేసులు బరాయించడమే కాకుండా ఆస్తులను కొల్లగొట్టి తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని ఆయన గుర్తు చేశారు. వైసిపి ప్రభుత్వం కుల పాతిపదికను కుల సంఘాలను రెచ్చగొట్టి ఓట్లు వేయించేందుకు కుటిల ప్రయత్నం చేస్తున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలెం లో అత్యధికంగా ఇబ్బందులకు గురైంది రెడ్డి సామాజిక వర్గం వారని, పులివెందుల ప్రాంతానికి చెందిన తానే తెలుగుదేశం పార్టీలో చంద్రబాబు నాయకత్వంలో ప్రశాంతంగా ఉన్నానని ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని ఆయన కోరారు.

**కార్యకర్తలకు అండగా ఉంటాం - దామచర్ల సత్య**

నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటామని కొండేపి నియోజకవర్గ యువ నాయకులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి దామచర్ల సత్యనారాయణ తెలిపారు. కొండేపి నియోజకవర్గం అంటే దామచర్ల కుటుంబమని ప్రభుత్వం అధికారంలో ఉన్న లేకపోయినా ఎల్లవేళలా కార్యకర్తల సంక్షేమం కోసం కృషి చేస్తామన్నారు. గత 40 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ మారని కుటుంబం అంటే దామచర్ల కుటుంబమేనని ఆయన తెలిపారు. ఎవరికి ఏ అవసరం వచ్చినా తనను నేరుగా సంప్రదించవచ్చునని ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో కొండేపి నియోజకవర్గ శాసన సభ్యునిగా డోల బాల వీరాంజనేయ స్వామి నాలుగవసారి పోటీ చేయుచున్నారని ఆయనను ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించి శాసనసభకు పంపించాలని సత్య కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు, తెలుగు యువత అధ్యక్షులు, బీసీ అనుబంధ విభాగాల నాయకులు, పార్టీ ఎస్సీ అనుబంధం నాయకులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, ప్రజలు వేలాది సంఖ్యలో పాల్గొన్నారు.

## జగన్‌ను ఇంటికి పంపేందుకు సిద్ధం

- టిడిపి మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేసిన పువ్వాడి వెంకటేశ్వర్లు

పామూరు, మేజర్‌న్యూస్: ప్రజలను మోసగించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని వీరభద్రాపురం గ్రామంలోని బూత్ నెంబర్ 236లో



కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి టిడిపి కరపత్రాలు పంపిణీ చేస్తూ వైసీపీ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. టిడిపి అధికారంలోకి వచ్చాక చేపట్టబోయే అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు అన్ని కులాల వారికి మేలు జరిగింది అన్నారు. నియోజకవర్గంతో పాటు రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెట్టాలంటే తెలుగుదేశం పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలన్నారు. కనిగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి ని అఖండ మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలన్నారు. వైసీపీకి ఓటు వేసి మరోసారి మోసపోవద్దు అంటూ సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు పూనాటి వెంకటేశ్వర్లు, టిడిపి మండల సీనియర్ నాయకులు పువ్వాడి రామారావు, టిడిపి యూనిట్ ఇన్చార్జి గొడుగులూరి కిరణ్, పువ్వాడి వెంకటేశ్వర్లు (బెంగుళూరు) గ్రామస్తులు పాల్గొన్నారు.

## సైకో పోవాలి సైకిల్ రావాలి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ముప్పలపాడు పంచాయితీలోని ఇరగారెడ్డి పల్లి గ్రామంలో సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు గోరా వెంకట రంగయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ మన జాతీయ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల మేనిఫెస్టోలో సూపర్ సిక్స్ పథకాలను ప్రవేశ పెట్టడం



జరిగిందని రాష్ట్రంలో జరుగుతున్న అవినీతిని ఎండగట్టే రోజులు దగ్గర పడ్డాయని ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటేసి మన ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


స్వాగతం
సుస్వాగతం
నేడు వెలుగొండ ప్రాజెక్టు
ప్రారంభోత్సవానికి విచ్చేయుచున్న
రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు
శ్రీ వై.యస్.
జగన్‌మోహన్ రెడ్డి గారికి
వైసీపీ నాయకులకు, కార్యకర్తలు,
అభిమానులకు మా హృదయపూర్వక
స్వాగతం... సుస్వాగతం
మార్కాపురం నియోజకవర్గ
వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ
నాయకులు, కార్యకర్తలు
శ్రీ అన్నా వెంకట రాంబాబు గారు
శాసనసభ్యులు, గిద్దలూరు
మార్కాపురం నియోజకవర్గ
వైసీపీ ఇన్‌ఛార్జి

# పైశాచిక గురువు

## - విద్యార్థిని గాయపరిచిన వైనం

కురిచేడు, మేజర్‌న్యూస్: మండలంలో అంబేద్కర్ గురుకుల బాలుల పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థిని ఆ పాఠశాల ఉపాధ్యాయుడు ఆదివారం దాష్టికంగా పిడుగుద్దులతో గాయపరిచిన సమాచారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తల్లిదండ్రులు మంగళవారం పాఠశాలకు రావడంతో విషయం బయటకు వచ్చింది. తల్లి తండ్రులను విడిచి చదువుకోసమై వస్తున్న గ్రామీణ పేద విద్యార్థుల బాగోగులు చూసుకొని విద్యాబుద్ధులు నేర్పించవలసిన ఉపాధ్యాయులు నేడు నిర్లక్ష్యంగా విద్యార్థుల విషయంలో వ్యవహరిస్తున్నా తీరు చాలా బాధాకరం. విద్యార్థుల యొక్క మంచి చెడులు, చదువు, క్రమశిక్షణ వంటివన్నీ పరిశీలించటం కోసం ప్రిన్సిపాల్ కు ఆ పాఠశాల పరిసరాల్లోనే మంచి బంగ్లా ఏర్పాటు చేసి ఆయన నివాసం కొరకు ఏర్పాటు చేస్తే ఆ పాఠశాల ప్రిన్సిపాల్ మాత్రం ఏ మాత్రం నివాసము ఉండకుండా 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న వినుకొండలో నివాసం ఉంటూ సాయంత్రం వెళ్లి ఉదయం వస్తుంటాడు. సాయంత్రం నుంచి తెల్లవారే దాకా ఆ విద్యార్థులకు అన్నం, విద్య బుద్ధులు, మంచి చెడులు ఎవరు చూడాలి, క్రమశిక్షణ ఎవరు అలవర్చాలి, నిర్లక్ష్యంగా లక్షల్లో జీతాలు పొందుతున్న ప్రధాన ఉపాధ్యాయులు ఆ ప్రాంతంలో నివాసం ఉండాల్సి ఉంటే తన బాధ్యతల విస్మరించి నిబంధనలు తుంగలో తొక్కి తనకిష్టం వచ్చిన చోట నివాసముంటు తనకి ఇష్టం వచ్చినట్టుగా వస్తూపోతూ పిల్లల విధి నిర్వహణలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నట్టు గమనించవచ్చు. నిత్యం పరిశీలించే వ్యక్తి లేనప్పుడు ఆ పాఠశాల ఏ విధంగా నడుస్తుందో మనం గమనించవచ్చు. ఈ పాఠశాలలో నిర్లక్ష్యమైన ఉపాధ్యాయులను బాధ్యతలు విస్మరించి దూర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రధానోపాధ్యాయులను పై చర్యలు తీసుకుంటే తప్ప విద్యార్థుల భవిష్యత్తు ఆ పాఠశాల విలువ భవిష్యత్తులో ప్రభుత్వం లక్ష్యం నెరవేరదు. తల్లి తండ్రులను వదిలి గురువునే నమ్ముకుని చదువుకోవాలని తాపత్రయంతో ఎంతోమంది పేద విద్యార్థులు ఉన్నత శిఖరాలు చేరాలంటే ఉన్నత విద్య శాఖ ఖచ్చితంగా ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి. ఇలాంటి సంఘటనలు మరి ఎప్పుడు జరగకుండా ఉపాధ్యాయులు విద్యార్థుల పరిసర ప్రాంతాల్లోనే నివాసం ఉండేటట్లు చర్యలు తీసుకోవాలి. ఏదేమైనప్పటికీ నిర్లక్ష్యంగా రైటు ఎడ్యుకేషన్ యాక్ట్ విస్మరించి ప్రవర్తించిన ఉపాధ్యాయునిపై, ఆ ప్రాంతంలో ఉన్న బంగ్లాలో నివసించకుండా తన ఇష్టం వచ్చినట్టుగా విధులు నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయునిపై చర్యలు తీసుకున్న రోజు విద్యార్థుల్లో, వారి తల్లిదండ్రులు నమ్మకం ఉంటుంది ఆ నమ్మకాన్ని స్థిరంగా ఉంచాల్సిన బాధ్యత ఉన్నత అధికారులపై ఉందని ప్రజా సంఘాలు వాపోతున్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీశైల మల్లన్న తలపాగా గ్రామోత్సవం

వేటపాలెం, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి పండుగ సందర్భంగా బాపట్ల జిల్లా వేటపాలెం మండలం పందిళ్ళపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గంగా పార్వతీ సమేత పునుగు రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో దేవాంగ శివ స్వాములు అత్యంత నియమ నిష్ఠలతో ఆచార సాంప్రదాయాలతో శ్రీశైల మల్లన్న తలపాగా గత 40 రోజులు నుండి శివ మాల దీక్షలో ఉండి చేతి



మగ్గం మీద తయారు చేసిన చేనేత వస్త్రం బాపట్ల జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం, దేవాల మనో బ్రహ్మ దేవాంగ సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో దేవాంగపురి పంచాయితీ హస్తినాపురం గ్రామస్తులు శ్రీ పృథ్వీ వెంకటేశ్వర్లు వారి కుమారులు వెంకట సుబ్బారావు ఆశీస్సులతో ఈ తలపాగా తయారు చేయడం జరిగినది. దానిలో భాగంగా మంగళవారం దేవాంగ ప్రముఖులు సత్రం మల్లేశ్వర రావు శ్రీశైలం ఉమా రామలింగేశ్వర దేవాంగ సత్రం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర, ఆంధ్రప్రదేశ్ దేవాంగ సంక్షేమ సంఘం మహిళా విభాగం అధ్యక్షులు డాక్టర్ సజ్జా హేమలత, వేటపాలెం జెడ్పిటిసి, బాపట్ల జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షులు బండ్ల తిరుమలా దేవి, నీలకంఠాపురం అనాధ వృద్ధాశ్రమాలయం కన్వీనర్ గుత్తి విశ్వేశ్వర రావు, బాపట్ల జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్ పండ్ల బాబు, అధ్యక్షులు కుర్మా రాహుల్ జి, ప్రధాన కార్యదర్శి అరుణ్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ బుసం శ్రీనివాసరావు, కన్వీనర్ గుంటూరు బ్రహ్మం, మాజీ ఎంపీటీసీ పేరిసెట్ల పద్మజ, సభ్యులు గుత్తి దేవకి నందన్ రావు కర్ల పోలయ్య పాల్గొన్నారు. గ్రామోత్సవంలో కర్ర సాధనము, బాక్సింగ్, శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దండకం, కోలాట సమాజం వారిచే కోలాటం, బాణా సంచా కాల్పులతో గ్రామ వీధుల్లో శ్రీశైల మల్లన్న తలపాక కార్యక్రమం కనులు విందుగా జరిగినది. తదుపరి 5000 మంది భక్తులకు శివాలయం వద్ద అన్న సంతర్పణ కార్యక్రమం కమిటీ వారితో ఏర్పాటు చేయడం జరిగినది.

# పేదల సొంతింటి కల సాకారమే సీఎం లక్ష్యం..

## - జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

చీమకుర్తి, మేజర్‌న్యూస్: పేదల సొంతింటి కల సాకారమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పేర్కొన్నారు. మంగళవారం చీమకుర్తి పట్టణంలోని 4,5,19,20 వార్డుల్లో నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా మహిళల పేరిట రిజిస్టర్ చేసిన రిజిస్ట్రేషను పత్రాలను జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, సంతనూతలపాడు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త, రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున, దర్శి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే డాక్టరు.బూచేపల్లి శివప్రసాదు రెడ్డి చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషికి కనీస అవసరాలైన కట్టుకోవటానికి బట్ట, తినటానికి తిండి, ఉండటానికి ఇళ్లు, ఆరోగ్య భద్రత రాష్ట్రంలో ప్రతి పేదవాడు కలిగి ఉండలాన్నదే ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఉద్దేశ్యమన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను తమ ప్రభుత్వం అమలు చేసి పేదలకు బాసటగా నిలిచిందన్నారు. బృహత్తర పథకాలతో ప్రజామన్ననలు పొందిన జగనన్నను ఎదుర్కొనలేక ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకమై ముకుమ్మడి దాడికి ప్రయత్నిస్తున్నాయన్నారు. రానున్న ఎన్నికలల్లో ఓటు అనే ఆయుధం ద్వారా ప్రజలే



వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి, ప్రముఖ వైద్యులు డాక్టరు.బి.జవహర్, జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు క్రిష్టిపాటి శేఖర్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షులు ఓబుల్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చల్లా అంకులు, కౌన్సిలర్లు, వైఎస్సార్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సైకిల్ గుర్తుకు ఓటెయ్యండి - అభివృద్ధి సాధించండి

## - సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దొడ్డిచింతల పంచాయితీలో ఇంటింటికి సూపర్ సిక్స్ పథకాలను చేరవేస్తున్న సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించి కనిగిరిని అభివృద్ధి పథంలోకి



నడిపించుకోవాలని అన్నారు. అలాగే జాతీయ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 14 ఏళ్ళ ముఖ్యమంత్రిగా చేసి మన రాష్ట్రానికి ఎనలేని కృషి చేశారని మళ్లీ ఒకసారి అవకాశం ఇచ్చి మన అమరావతిని మనం కాపాడుకోవాలని భావితరాలను గుర్తు ఉంచుకొని సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కన్వీనర్ కోటపాటి శ్రీనివాసులు రెడ్డి, సానికొమ్ము నారాయణరెడ్డి, మాజీ సర్పంచి గుమ్మ నాగూరు మోన, పార్టీ నారాయణ ఐ టిడిపి నాయకులు కొర్రు బాబు, తాళ్లూరి గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకులకు పోలీసులు ముందస్తు నోటీసులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గ బిజెపి నాయకులకు ముందస్తుగా నోటీసులు అందచేశారు. ఈనెల 6వ తేదిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా వెలుగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తాంనంటూ సమాచారం రావడంతో రాష్ట్ర బిజెపి నాయకులు అడ్డుకుంటారని ముందస్తుగా గిద్దలూరు నియోజకవర్గ బిజెపి నాయకులకు పోలీసు వారు నోటీసులు జారీ చేసినట్లు గుమ్మ రాముడు యాదవ్ గిద్దలూరు నియోజకవర్గం కో కన్వీనర్ తెలియజేశారు.





# కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి ఆదేశాల మేరకు ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రొంగల గోపి శ్రీనివాస్ సూచనల మేరకు మంగళవారం ప్రకాశం జిల్లా గిద్దలూరు నియోజకవర్గం గిద్దలూరు పట్టణంలోని పాతాళ నాగేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో యాదవ సామాజిక వర్గం సమావేశం నిర్వహించబడినది. ఈ సమావేశంలో మన భారదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గురించి తెలియచేయడం జరిగింది. ఈ సమావేశానికి గిద్దలూరు నియోజకవర్గం వర్గం నాయకులు గుమ్మ రాముడు యాదవ్ గిద్దలూరు నియోజక వర్గం కో కన్వీనర్, గిద్దలూరు నియోజకవర్గం ఓబీసీ మోర్చా అధ్యక్షులు దుగ్గాని వరప్రసాద్ యాదవ్ ఈ సమావేశానికి ఓబీసీ మోర్చా బీసీ అధ్యయన కమిటీ 56 బిసి కార్పొరేషన్స్ సెల్ రాష్ట్ర కన్వీనర్ కేతిగుంట్ల సుబ్బారాయుడు, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు తానికొండ సురేష్ యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జెవి నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయులు, గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపిశెట్టి ఉదయ శంకర్, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి దూదేకుల బాదుల్లా, జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్ గౌడ్, ప్రకాశం జిల్లా ముస్లిం మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ వలి, పట్టణ ఉపాధ్యక్షులు రమణ, భారతీయ జనతాపార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల వద్ద సదుపాయాలు ఏర్పాటు చేయాలి : ఈఆర్ఓ

దర్శి, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాల వద్ద వసతులు ఏర్పాటు లను త్వరిత గతిన పూర్తి చేయాలని ఈ.ఆర్.ఓ ఎం.వి ఎస్.లోకేశ్వరరావు అధికారులను ఆదేశించారు. స్థానిక తహసీల్దార్



కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు తో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ.ఆర్.ఓ మాట్లాడుతూ ఎ.ఈ.ఆర్.ఓలో క్షేత్ర స్థాయికి పోలింగ్ కేంద్రాలు వసతులు పరిశీలించి, ఏమి కావాలో గుర్తుంచి వాటిని ఏర్పాటు చేయాలని కోరారు. ఎన్నికల విధులలో అలసత్వం అట్టి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## వెంకయ్య ఆశ్రమంలో అన్నదానం



మార్టూరు, మేజర్‌న్యూస్: విజయనగర్ కాలనీలోని వెంకయ్య సోషల్ వెల్ఫేర్ సొసైటీ ఆశ్రమంలో మార్టూరు వాస్తవ్యులు కీర్తిశేషులు పుట్ట వెంకటేశ్వర్లు(రెడ్డమ్మ) మాజీ సర్పంచ్ ఏకాదశి సందర్భంగా వారి భార్య, సాంబమ్మ కుమారుడు పొట్ట రాఘవేంద్ర, కుటుంబ సభ్యులు ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు.స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రావుల బాపయ్య (విశ్రాంతి ఉద్యోగుల రాష్ట్ర ఉపాధ్యక్షులు), మద్దుమాల శ్రీనివాస్ చిట్టిబాబు (మండల కార్యదర్శి), పోపూరి శివ రామ కోటేశ్వరరావు(మండల ఉపాధ్యక్షులు), దరువురి సుబ్బారావు, డాక్టర్ కొర్రపాటి లక్ష్మీనారాయణ, కే.నిర్మల ఇన్నర్ విల్ క్లబ్ ఆఫ్ శతాబ్ది అధ్యక్షురాలు), రమా దేవి (తెలుగుదేశం పార్టీ మార్టూరు మండల మహిళా అధ్య క్షురాలు), అరుణ (ఇన్నర్ విల్ సెక్రటరీ), ఆశ్రమ అధ్య క్షులు తనిష్ శివ రాజేష్ పాల్గొన్నారు. ఆశ్రమ అధ్య క్షు లు తన్నీరు శివరాజేష్ దాతలకు ధన్యవాదాలు తెలిపారు.

## వివేక పోస్టర్ స్కూల్ లో ఘనంగా ఫేర్ వెల్ పార్టీ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం వివేక ఫోస్టర్ హై స్కూల్ నందు పదవ తరగతి వీడ్కోలు సభ (పేర్ వెల్ పార్టీ) కోలాహలంగా నిర్వహించారు. ముందుగా సరస్వతీ మాత పటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన తో ఈ కార్యక్రమం ప్రారంభించారు. విద్యార్థుల దైవ ప్రార్ధన గీతాలు హృద్యంగా ఆలపించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సుకుమార్ మాట్లాడుతూ శ్రద్ధాసక్తులతో కష్టాన్ని ఇష్టంగా మార్చుకుని చదివి మంచి మార్కులు సాధించి పాఠశాల ను అగ్రస్థానంలో నిలబెట్టాలని ఆకాంక్షించారు.తెలుగు పండిట్ బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శ్రద్ధవాన్ లభతే జ్ఞానం అని పెద్దలన్నట్లుగా కావాన్ని వృథా చేయకుండా ఒక పద్ధతి ప్రకారం ఓర్పు నేర్పుతో విద్యా ర్థులు లక్ష్యాన్ని సాధించాలని ఉద్బోధించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సురేష్,శ్రీనివాస్, జాన్ సైదా, హైమావతి, శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్కడైతే స్త్రీలు పూజింపబడతారో అక్కడ సకల దేవతలు కొలువు తీరుతారు: చేబ్రోలు శైలజ



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: మహిళలు అన్ని రంగాలలో రాణించినప్పుడే సమాజంలో నిజమైన అభివృద్ధి సాధ్య మని ఎక్కడైతే స్త్రీలు పూజించబడతారో అక్కడ సకల దేవతలు కొలువు తీరుతారని ఐసిడిఎస్ సిడిపిఓ చేబ్రోలు శైలజ పేర్కొన్నారు. మహిళలు సమాజంలో విపత్కర పరిస్థితుల నుండి తమని తాము ఎలా రక్షించుకోవాలి విధి నిర్వహణలో మహిళలు ఆత్మస్థైర్యా న్ని ఎలా పెంపొందించుకోవాలి తదితర విషయాలపై దిశా నిర్దేశం చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించు కొని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాపట్ల, కర్లపాలెం, చందోలు, చెరువు జమ్ములపాలెం లో బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా ఆడపిల్ల లను కన్న తల్లులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ కుమారి, అంగన్వాడీ కార్యకర్తలు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# సబ్ స్టేషన్‌ను ముట్టడించిన రైతులు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండ లంలోని శంకరా పురంలోని విద్యుత్ సబ్ స్టేషన్ అన్నదాతలు ముట్టడిం చారు. త్రి ఫేజ్ విద్యుత్ సక్రమంగా ఇవ్వటం లేదని మంగళవారం రాత్రి సబ్ స్టేషన్ ముట్టడించారు. గత వారం రోజులు నుండి విద్యుత్ సక్రమంగా సరఫరా లేక పోవడం తో పంటలు ఎం డు ముఖం పట్టాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అప్రకటిత విద్యుత్ కోత తీవ్రంగా నష్ట పోతున్నామని రైతులు తెలిపారు. పేరు కే 9గంటలు త్రి ఫేజ్ విద్యుత్ గాని ఆరు గంటలు కూడా ఇవ్వటం లేదన్నారు. త్రి ఫేజ్ విద్యుత్ ఇచ్చిన అప్పటికి వేళ పాల లేకుండా సరఫరా నిలిపి వేస్తున్నారని, సబ్ స్టేషన్లో సిబ్బందిని అడిగితే పై అధికారులుని అడగమని చెబుతున్నారని రైతులు తెలిపారు. మంగళవారం అసలు త్రి ఫేజ్ విద్యుత్ లేకపోవటంతో అరుగాలం కష్టపడి పని చేసి పండించిన పంట చేతికి అందే సమయంలో విద్యుత్ లేక పోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు. సబ్ స్టేషన్ పరిధిలోని శంకరాపురం, పోలవరం, నూజిలపల్లి, కంభం పాడు, సుంకరవారి పాలెం రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతు న్నారు. ఆరు నెలలు క్రితం ముండ్ల మూరు ఎఈ రిటైర్ అయ్యారు. అప్పటి నుండి ఎఈని నియమించలేదు. తమ సమస్యలు ఎవ్వరికి చెప్పు కోవలో పరిస్థితిలో ఉన్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎఈని నియమించి, ఇబ్బంది లేకుండా త్రి ఫేజ్ విద్యుత్ సరఫరా చేయాలని రైతులు కోరారు.

# భైరవకోనలో ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు



సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో మహాశివరాత్రి సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లను దేవాదాయశాఖ తిరుపతి ప్రాంతీయ సంయుక్త కమీషనర్ ఎన్‌వియస్‌ఎన్ మూర్తి పరిశీలించారు. ఈ సం దర్భంగా భైరవకోనలో పర్యటించి ముందుగా త్రిముఖదుర్గ అమ్మవారు కాలభైరవేశ్వరస్వామి నగరేశ్వరస్వామిలను దర్శించుకుని పూజలుచేయగా అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి దేవస్థానం పట్టువస్త్రాలతో సత్కరించి ఆశీర్వదిం చారు.అనంతరం స్థానిక జలపాతం వద్ద ఏర్పాట్లు వాహన పార్కింగ్, దర్శనానికి క్యూలైన్లు ఏర్పాటు తాగునీటి వసతుల పరిశీలించి భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్నివసతులు కల్పించాలని దేవస్థానం ఇఓ నర్రా నారాయణరెడ్డి, ఛైర్మన్ సిద్దు రమణారెడ్డి వెంకటరెడ్డిలకు సూచించారు. అదేవిధంగా భైరవకోనలో చేస్తున్న అభివృద్ధి పనులను ఛైర్మన్ ఇఓ ఆర్జెసికి వివరించగా అభినందించి దాతల సహకరంతో మరింత అభివృద్ధి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుంచి పొగాకు వేలం ప్రారంభం

టంగుటూరు, మేజర్‌న్యూస్: నేటి నుండి పొగాకు వేలం ప్రారంభం కానుంది. మొదటిరోజు చింతలపాలెం క్లస్టర్ గ్రామాలైన చింతలపాలెం, దావగూడూరు గ్రామాల నుండి 18 బేళ్ళు అనుమతి ఇవ్వడం అయినది. 7న చింతలపాలెం, దావగుడూరు గ్రామాల నుంచి 27 బేళ్ళను అనుమతి ఇవ్వడమైనది. ఈ సీజన్‌కు టంగుటూరు వేలం కేంద్రంలోని 27 గ్రామాలను 12 వేలం ఆక్షన్ క్లస్టర్‌గా విభజించడమైనది. 2023-24 సంవత్సరానికి టంగుటూరు వేలంకేంద్రం పరిధిలోని 2842 రైతులు, 2794.19 బ్యారెన్లు, రిజిస్టర్ అయి ఉన్నారు. ఈ ఏడాది టంగుటూరు బోర్డు పరిధిలోని 5310.77 హెక్టార్లు ( 13276 .92 ఎకరాలు) అనుమతి ఇవ్వ గా రైతులు 7147 హెక్టార్లు ( 17868 ఎకరాలు) పంటను సాగు చేసినారు. 2023-24 సంవత్సరానికి 9.92 మిలియన్ కేజీలు అనుమతి ఇవ్వగా రైతులు ప్రాథమిక అంచనాలు ప్రకారం 15.00 మిలియన్లు కేజీలు పండించినారు. 2022-23 సీజన్ల గత సంవత్సరం టంగుటూరు వేలం కేంద్రంలో 13.88 మిలియన్ కేజీలు అమ్మకాలు జరిపి రూ.308 కోట్ల పైనే రైతులు ఖాతాలకు జమ చేయడం జరిగింది. గత సంవత్సరం సరాసరి ధర రూ.222, అత్యధిక ధర రూ.284, అత్యల్ప ధర రూ.159 ధరలుగా నమోదు అయినవి. మేలిమి రకం పొగాకు ధర రూ.228.59, మధ్యరకం పొగాకు ధర రూ.215.44, తక్కువ రకం పొగాకు సరాసరి ధర రూ. 200.44 ధరలుగా నమోదైనవి. మొత్తం 123 రోజులలో ఆక్షన్ ముగించడం జరిగింది. పొగాకు రైతులు తమ పండించిన పొగాకు పంటను వేలం కేంద్రంలోని అమ్ముకోవలెను. అలా కాకుండా బయట అమ్మినచో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. పొగాకు సూర బేళ్ళు కూడా వేలం కేంద్రంలోని అమ్మకాలు జరుపబడును. శీతల గిడ్డంగులు రైతులు పెట్టుకునే ముందు బోర్డుకి అనుమతి తీసుకొనవలెను అలాగే మరల బయటకి తీయవలనున్న బోర్డుకి అనుమతి తీసుకోవాలన్నారు. అలాగే గ్రామాల్లో అక్రమంగా పొగాకు కొనుగోలు చేసే దళారులు లేదా మధ్య వర్తులను గురించి బోర్డుకి లేదా విజిలెన్స్ వాళ్ళకి తెలియ జేయవలెను. అలాగే బయట అక్రమంగా అమ్ముతున్న వారి పేర్లను తెలియపరచిన వారి పేర్లును గోప్యంగా ఉంచి బోర్డు వారు తగిన పారితోషకం ఇవ్వడం జరుగుతుందన్నారు.

# బాపట్ల బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర బ్రాంచ్ లో ఘరానా మోసం

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: జిల్లా ప్రధాన నగరంలోని ఓ బ్యాంకులో కోటిన్నరగా పైగా నకిలీ బంగారం గుర్తించడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.సమాచారం మేరకు బాపట్ల పట్టణంలో ఏర్పాటు చేసిన బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర లో ఖాతాదారులు ఎవరైనా బంగారాన్ని తాకట్టు పెట్టుకుంటే బ్యాంకులో తనకా పెడుతున్న బంగారం నకిలీ దా నాణ్యతమైనద అని పరిశీలించే ప్రతినిధిగా వెల్లటూరి రాఘవేంద్ర అనే వ్యక్తిని 2023 మార్చి 21న బ్యాంకులో పెట్టుకున్నారు.కొన్ని నెలల వరకు బాగానే పనిచేసిన బంగారం నాణ్యత పరిశీలించే ప్రతినిధి మూడు నెలల పాటు తన చేతివాటాన్ని ప్రదర్శిస్తూ నకిలీ బంగారాన్ని 41 ఖాతాల ద్వారా బ్యాంకులో పెట్టించి కోట్ల రూపాయలు దోచుకున్నారని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర మేనేజర్ శ్రీ హరీష్ మంగళవారం బాపట్ల పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాపట్ల పట్టణ సిఐ శ్రీనివాసులు కదరం మేరకు పట్టణంలోని తొవ్వ కాలువ రోడ్డుకు చెందిన వెల్లటూరి రాఘవేంద్ర 2023 మార్చి 21న బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రలో బంగారం నాణ్యత పరిశీలించే ప్రతినిధిగా చేరారు అన్నారు. 41 ఖాతాల ద్వారా డిసెంబర్,జనవరి,ఫిబ్రవరి మాసాలలో ఒక కోటి,77 లక్షల,62 వెలు రూపాయలు విలువ చేసే నక లీ బంగారాన్ని బ్యాంకులో పెట్టి నగదు బ్యాంకు నుండి డ బ్బు తీసుకున్నారని బ్యాంక్ అధికారులు ఫిర్యాదు చేశార న్నారు.బ్యాంకు మేనేజర్ శ్రీ హరీష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పూర్తిస్థా యిలో విచారణ చేసి ఖాతా దారుల వివరాలు సేకరించి వారిని కూడా విచారించి త్వరలోనే కేసును చేదిస్తామని చెప్పారు.

**గంజాయి కేసులో జైల్లో ఉన్న అనుమానితుడు**

బ్యాంకులో బంగారం నాణ్యత పరిశీలించే ప్రతినిధి రాఘ వేంద్ర నకిలీ బంగారం పెట్టి కోటి 77 లక్షలు బ్యాంకు నుం డి తీసుకున్నారని ఇతని ద్వారానే ఈ అవకతవకలు జరి గాయని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.అయితే సదరు అనుమానితుడిగా ఉన్న వ్యక్తి ఇప్పటికే జైలులో ఉన్నాడు. ఫిబ్రవరి 14 న అనుమానితుడు రాఘవేంద్ర తో పాటు మరో ఇద్దరు యువకులను పట్టణ పోలీసులు అదుపులోకి తీసు కున్నారు.

వారి వద్ద నుండి 20 కేజీల గంజాయి స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి జైలుకు పంపించారు. ఫిబ్రవరి 15 న బ్యాంక్ అధికారులు బ్యాంక్‌లో నకిలీ బంగారాన్ని గుర్తిం చారు.మార్చి 5వ తేదీన బ్యాంక్ లో మోసం జరిగిందని పోలీ సులకు ఫిర్యాదు చేశారు.ఈ నకిలీ బంగారం కేసులో రాఘ వేంద్ర పాత్రతో పాటు ఇంకా ఎవరైనా పాత్ర ఉందేమో అనే ఆలోచనలో కూడా పోలీసులు కేసును విచారిస్తున్నట్టు తెలు స్తుంది.సుమారు మూడు నెలల పాటు నకిలీ బంగారం బ్యాంకులో పెట్టి డబ్బులు తీసుకుంటూ ఉంటున్నారంటే ఒ క వ్యక్తి వల్ల అయ్యే పని కాదని బ్యాంక్ అధికారుల చేతి వాటం కూడా ఉందనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి . ఏది ఏమైనప్పటికీ పోలీసులు పూర్తిస్థాయి లో విచారణ చేపట్టి వివరాలు వెల్లడించాల్సి ఉంది.

## పేస్‌లో ఓటు హక్కుపై అవగాహన



టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ కళాశాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన మేరా పెహ్లా ఓట్ దేశ్ కేలియే అనే కార్యక్రమంలో భాగంగా వల్లూరు లో ర్యాలీ, కళాశాలలో విద్యార్థులకు అవగాహన పెంపొందించారు. ఈ కార్య క్రమంలో భాగంగా కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడు తూ మొదటి సారిగా ఓటు హక్కును పొందిన విద్యార్థులను ఉద్దేశించి ఓటు హక్కు అమూల్యమైనదని, ఇది దేశ భవిష్యత్‌ని నిర్ణయిస్తుందని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగిం చుకోవాలని, యువతను ఓట్లు వేసేలా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో కళాశాల డీన్ స్టూడెంట్ అఫైర్స్ డా.ఆర్.వీరాంజనేయులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.యం.మల్లిఖార్జున రావు, ఎన్‌సిసి లెఫ్టినెంట్ పృధ్వీ కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## బద్రీ కేధారేశ్వర శివాలయంలో ప్రత్యేక పూజలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం కర్లపాలెం గ్రామం లో వేంచేసి వున్న శ్రీ గంగా గౌరీ సమేత బద్రీ కేధారేశ్వర శివాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన బాపట్ల నియోజ కవర్గ టిడిపి, జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ వేగేశన నరేంద్ర వర్మ గారు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు. అనంతరం శివ స్వాముల అన్నదాన కార్యక్రమములో పాల్గొన్నారు.

## నేడు ఆనందబాబు ప్రచార కార్యక్రమం ప్రారంభం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: వేమూరు నియోజకవర్గంలోని చిలుమూరు గ్రామ ంలో ప్రారం భమవుతున్న ఉమ్మడి తెలు గు దేశం పార్టీ-జనసేన పార్టీ -2024 ఎన్నికల ప్రచార ప్రారంభ కార్యక్ర మంను విజయవంతం చేయాలని తెలు గుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూను గుంట్ల సాయిబాబాకోరారు. మంగళ వారం ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మన వేమూరు నియోజకవర్గం భావితరాల భవిష్యత్తు కొరకు అహర్నిశలు శ్రమిస్తూ,ఎన్ని అడ్డంకులు ఎదురైన ధైర్యంగా, సాహసోపేతంగా ఎదుర్కొంటున్న మన నాయకుడు మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు నాయ కత్వాన్ని బలపరిచే ప్రచార కార్యక్రమం ప్రారంభం లో భాగంగా ఉమ్మడి తెలుగుదేశం పార్టీ, జనసేన 2024-ఎన్నికల ప్రచార రేపు అనగా బుధవారం ఉదయం గం 8.00 లకు కొల్లూరు మండలం చిలుమూరు గ్రామంలోని శ్రీ వేణు గోపాల స్వామి దేవస్థానం వద్ద స్వామివారికి ఆనందబాబు పూజలు నిర్వహించి, అనంతరంప్రచారం ప్రారం భమవుతుంద న్నారు.ఈ ప్రారంభ కార్యక్రమం లో మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు పాల్గొంటారు.కావున తెలుగుదేశం,జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు వేలాదిగా విచ్చేసి జయప్రదం చేసే విధానంలో ప్రతి ఒక్కరు భాగ స్వాములై విజయ వంతంచేయాలని సాయిబాబా కోరారు.